సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 12 ఆగస్టు 2025 పేజీలు 10

# అభివృద్ధే నా లక్ష్యం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్దే తన లక్ష్యం అని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటి హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పార్టీలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ భారస అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి,మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు,యువ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరి నేత, కాలనీ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, కోశాధికారి మోహన్ రెడ్డి పలువురు నాయకులు ,కాలనీవాసులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధికి

# నిరంతర కృషి

- రూ. 15 కోట్ల 83 లక్షలతో అభివృద్ధి పనులకు
- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే గాంధీ, శంకుస్థాపనలు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం పని చేస్తున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. రూ. 15 కోట్ల 83 లక్షల వ్యయంతో సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి కాలనీ, బృందావనం కాలనీ, పాపిరెడ్డి నగర్, సుదర్శన్ నగర్ కాలనీ, భాగ్య లక్ష్మి నగర్ ఫేస్-2, శిల్పా గార్డెన్స్, వెంకటేశ్వర కాలనీ, సెంట్రల్ పార్క్ ఫేస్ -2, కామ్లెట్ కాలనీ, శ్రీ మారుతీ నగర్, సీఎంసీ లేఔట్, ఇందిరా నగర్ లో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల పనులకు కల్వర్టు , బాక్స్ డ్రైన్ , ఆర్ సీసీ బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ రూ. 15 కోట్ల 83 లక్షల వ్యయంతో చేపట్టబోయే నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. మిగతా 2లో

## నగరంలో గణేష్ ఉత్సవాలు

# ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి





- జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్
- ఉత్సవాల నిర్వహణకు నిధుల కొరత లేదు
- గతం కంటే ఘనంగా గణేష్ ఉత్సవాలను నిర్వహిస్తాం

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి) రానున్న గణేష్ ఉత్సవాలు గ్రేటర్ హైద రాబాద్ పరిధిలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా , శాంతియుత వాతా వర ణంలో జరిగేలా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత ప్రభుత్వ శాఖ ల అధికారులు సహకారం అందించాలనీ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు. మిగతా 2లో



## హయత్ నగర్‌లో

# భారీ వర్షం



హయత్ నగర్, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన హయత్ నగర్ లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో విజయవాడ హైవేరా దారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ ఏసిపి నవీన్ రెడ్డి, సీఐలు గట్టు మల్లు, శ్రీనివాస రెడ్డి, శ్రీనివాస్, ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు మాత్రమే చట్టబద్ధత ఉంది

▶▶ కాలనీ అభివృద్ధి కోసం భౌగోళికంగా నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నాం ▶▶ కాలనీ అభివృద్ధితో పాటు పక్క కాలనీ అభివృద్ధికి కూడా కృషి చేస్తున్నాం ▶▶ సమస్యలు పరిష్కరించుకుంటున్నాం ▶▶ మీడియా సమావేశంలో వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోగుల రాంబాబు, బి. రాజేందర్‌రెడ్డి



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు ఆధ్వర్యంలో నార్త్‌కాలనీలోని అసోసియేషన్ కార్యాలయంలో మీడియా సమావేశంలో కాలనీ అసోసియేషన్ కారవర్గ సభ్యులు మాట్లాడుతూ వైదేహినగర్ కాలనీ పేరు వాడుకోవడానికి ఎవరి అనుమతి అవసరం లేదన్నారు. ఎవరికి కాపీ రైట్స్ హక్కు కూడా లేదని వివరించారు. ఒక కాలనీలో ఒకే అసోసియేషన్ ఉండాలని ఏ చట్టంలో లేదని, సంక్షేమ సంఘాల చట్ట బద్ధతను రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీ స్ నిర్ధారిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోగుల రాంబాబు, కార్యదర్శి రాజేందర్‌రెడ్డి సభ్యులు వేణుగోపాల్ మాట్లాడుతూ వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్టర్ నెంబర్ 981/2022 గా రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయబడి 30/10/2022 నుండి అమల్లో ఉండడం జరిగిందని, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు, అసోసియేషన్ సభ్యులకు చట్ట బద్ధత ఉందని వారు డాక్యుమెంటేషన్ ద్వారా నిరూపించుకోవడం జరిగింది. అసోసియేషన్ లో 250 మంది సభ్యులు సభ్యత్వాన్ని పొంది ఉన్నారని అందరి సమన్వయంతో కాలనీ అభివృద్ధి చేసుకుంటున్నామని వారు తెలిపారు. మా వైదేహినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు మాత్రమే చట్టబద్ధత ఉందని అనుచిత వాఖ్యలు చేసిన వారికి, అసోసియేషన్ సభ్యులకు చట్టబద్ధత లేదని వాళ్లు అసలు అసోసియేషన్ సభ్యులుగా అర్హత కోల్పోయి చాలా కాలం అయిందని, అది కూడా వారికి తెలియకపోవడం శోచనీయమని ఈ సందర్భంగా నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. అందుకోసం రోడ్డు త అవతల ఉన్న వారి అసోసియేషన్ కు సంబంధించిన సభ్యులు మానార్త్ అసోసియేషన్ సభ్యులను కలిసి, మీరే మా కాలనీ బాగోగులు , రోజు వారి సమస్యలు చూడాలని తమను కోరారని, మేము కాలనీ లొ అధ్యక్ష, కార్యదర్శులను నియమించుకొని ఎన్నికలు ఏర్పాటు చేసుకుంటామని మీరు మాకు సహాయ సహకారాలు అందిస్తే చాలని వారు మమ్మల్ని అడగడం జరిగిందని ఇకనుంచి వారికి తమపూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా నార్త్ కాలనీ ప్రతినిధులు తెలిపారు. పాత అసోసియేషన్ వారు ఆదివారం జరిపిన సమావేశంలో సభ్యుల సంఖ్యను బట్టి వారి మీద కాలనీ వాసుల తీవ్ర వ్యతిరేకతను అర్థం చేసుకోవాలని వారు పేర్కొన్నారు. వారి సమావేశంలో సంస్కారం లేకుండా అక్కడ అసోసియేషన్ సభ్యులు మా నార్త్ కాలనీ అసోసియేషన్‌కు సంబంధించిన లే అవుట్ బోర్డులను, సైన్‌బోర్డులను తీసివేస్తాం అని తెలపడం అక్కడి నుంచి వచ్చిన వారు మాకు చెప్పిన విషయాల్లో రికార్డ్ అయిందని భవిష్యత్తులో అటువంటి కార్యక్రమాలు ఏమైనా చేసినట్లు అయితే నైతిక బాధ్యత వహించ వలసి వస్తుందని, భవిష్యత్తులో అలాంటి దుశ్చర్యలు జరిగితే దానికి వారే బాధ్యులని మా అసోసియేషన్ తరపున చట్టబద్ధంగా సివిల్, క్రిమినల్ చర్యలు చేపడతామని ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సహాయ సహకారాలతో 118 జివో ద్వారా అమలుకు ఎన్నికల కోడ్ వలన ఆపడం వల్ల పొందలేకపోయామని తెలిపారు. 118 జివో అమలు పునరుద్ధరణ కొరకు ఎమ్మెల్యే దేవిరెడ్డి నిలు పలుమార్లు కలువడం వారు త్వరలో దానికి సంబందించిన ప్రభుత్వ అధికారులను కలిసి జివో అమలును పునరుద్ధరించడం, జివోలో ఉన్న సమస్యలను పరిష్కరించి ఈ రిజిస్ట్రేషన్ సమస్య ఉన్న కాలనీలలో ఉన్న చివరి ఇంటి యజమాని వరకు కన్వేయన్స్ డీడ్స్ ను ఇప్పిస్థానని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. 118 జివో ద్వారా కన్వేయన్స్ డీడ్ పొందిన ఇంటి యజమానులకు ప్రాపర్టీ టాక్స్ తో పాటు వేకెంట్ టాక్స్ వస్తుందని దీన్ని తొలగించాలని గతంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మా నార్త్ కాలనీతో పాటు పక్క కాలనీలోని వారి లిస్టును వినతి పత్రం ద్వారా ఇవ్వడం జరిగింద ని, వారు ఈ సమాచారాన్ని జిహెచ్ఎమ్‌సి అదనపు కమీషనర్‌కు ఎండార్స్ చేయడం వారు దానికి స్పందించి మా కాలనీకి ఒకనోట్ పంపి ఆ లిస్టులోని వారందరూ కొత సమాచారాన్ని జతపరచవలసిందిగా టాక్స్ ఇన్‌స్పెక్టర్ ద్వారా తెలియజేయడం , మేము కాలనీ సమాచారాన్ని జతపరిచి మరల ఒక లిస్టు ప్రిపేర్ చేసి ఆ ఫైల్ అంతటిని హయత్‌నగర్ సర్కిల్ – 3 డిప్యూటీ కమీషనర్‌కు ఇవ్వడం జరిగిందని వారు వివరించారు. త్వరలో మా నార్త్ కాలనీలో ఉన్న ఇంటి యజమానులకు ప్రాపర్టీ టాక్స్ మాత్రమే వచ్చి వేకెంట్ ల్యాండ్ టాక్స్ మినహాయించడం జరుగుతుందని వారు హర్షం వ్యక్తం చేస్తు వివరించారు. కాలనీ వాసుల అభీష్టం మేరకు ప్రజా ప్రతినిధులు కాలనీ ని అభివృద్ధి చేయాలి కానీ ఇతర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులతో కొబ్బరికాయలు కొట్టించి మా కాలనీ అసోసియేషన్‌ను కించపడచడం సమంజసం కాదని ఈ విషయాన్ని కాలనీ వాసులు గమనిస్తున్నారని, భవిష్యత్తులో ప్రజా ప్రతినిదులు ఇలాంటి వ్యవహారాలు మానుకోవాలని సూచించారు. భౌగోళిక పరిస్థితిని బట్టి శ్రీ షిరిడి సాయిబాబ కళ్యాణ మండపం మానార్త్ కాలనీలో ఉందని, త్వరలో దీని గురించి విస్తృత సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యులతో చర్చించి ప్రజోపయోగంగా, చట్టబద్ధంగా తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిదులు వెల్లడించారు. ఈ సమావేశంలో కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, ప్రధాన కార్యదర్శి బి. రాజేందర్‌రెడ్డి, కోశాధికారి నాగరాజు, సభ్యులు రామనాధరెడ్డి, వేణుగోపాల్, మూర్తి, క్రిష్ణ, చక్రదర్, కోటేశ్వరయ్య, శ్రీనివాస్, ఆదిత్య, వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాసులు, శేషారెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో గణేష్ ఉత్సవాలు

## ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి



**మొదటిపేజీ తరువాయి...** సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ తేదీన పూర్తి కానున్న గణేష్ ఉత్సవాల ఏర్పాట్లపై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కమిషనర్ అధ్యక్షతన సన్నాహక సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... గత సంవత్సరం మాదిరి గానే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఘనంగా గణేష్ ఉత్సవాలు జరిగేలా జీహెచ్ఎంసీ, పోలీస్, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సహకారం అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే నగర పరిధిలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. గణేష్ ప్రతిమల ఊరేగింపు జరిగే

జాతీయ రహదారుల్లో ఏమైనా రోడ్లు రిపేర్ ఉంటే వాటిని కూడా చేపడతామని చెప్పారు. పోలీస్ శాఖ సూచన మేరకు నిమజ్జనం సజావుగా, వేగంగా పూర్తి చేసేందుకు గత సంవత్సరం కంటే ఎక్కువ క్రేన్ లు కూడా ఉపయోగిస్తామని చెప్పారు. గణేష్ ఉత్సవాల కు బడ్జెట్ ప్రాబ్లం లేదని, వివిధ పనుల నిమిత్తం గతం కంటే కూడా అధిక నిధులు కేటాయిస్తామని, లాజిస్టిక్స్ సమకూర్చుతామనీ కమిషనర్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులకు తెలిపారు. వేడుక సజావుగా జరిగేందుకు జోనల్ పరిధిలో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. గత లోటుపాట్లను సమీక్షించుకుంటూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గణేష్ ఉత్సవాలను జరిగేలా చూస్తామని కమిషనర్ తెలిపారు.

లా అండ్ ఆర్డర్ అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్ గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు పలు సూచనలు చేశారు.

ప్రతి సంవత్సరం భాగ్యనగర్, ఇతర గణేష్ ఉత్సవ సమితి లు, ప్రభుత్వ శాఖల సమన్వయంతో పండుగ సజావుగా జరుపుకుంటున్నామని అని తెలిపారు.

వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున గణేష్ పండా లు, మండపాల నిర్మాణానికి క్వాలిటీ మెటీరియల్ , క్వాలిటీ వైరింగ్ తో సహా నాణ్యమైన లాజిస్టిక్ ఉపయోగించాలని చెప్పారు.

ఊరేగింపు సమయంలో ప్రతిమల అధిక ఎత్తుతో ఇబ్బందులు, ట్రాఫిక్ జామ్ కాకుండా ఉండేందుకు ముందే

రూట్ మ్యాప్ , వాహనం హైట్ ఆధారంగా ప్రతిమలను ప్రతిష్టించాలని కోరారు. ప్రతి మండపం వద్ద కనీసం ఒక్క సీసీ కెమెరా ఏర్పాటు చేసుకునేలా చూడాలని కోరారు. పెద్ద మండపాల్లో ముగ్గురికి తగ్గకుండా వాలంటీర్ సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. పెద్ద మండపాలలో సందర్శనం కోసం వచ్చే మార్గాలను వేరు వేరు గా ఏర్పాటు చేయాలన్నారు.

ఖైరతాబాద్, బాలాపూర్ సహా నగరంలోని అన్ని గణేష్ విగ్రహాల ఊరేగింపు సకాలంలో ప్రారంభం అయ్యేలా సహకరిస్తే నిమజ్జనం సజావుగా సాగుతుందని చెప్పారు.

అంతకుముందు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు గణేష్ ఉత్సవాలు సజావుగా జరిగేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.

సమావేశంలో ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్,

అడిషనల్ కమిషనర్ లు రఘు ప్రసాద్, సుభద్ర, హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోట శ్రీవాత్సవ

సీఈ రత్నాకర్, ఎలక్ట్రికల్ %ఎవ% ప్రభాకర్, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, రవి కిరణ్, వెంకన్న, హేమంత్ సహదేవరావు, అపూర్వ చౌహాన్, హెచ్ఎండిఏ, హెచ్ఎంఆర్ఎల్, టిజి ఆర్టి సి , హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, హెచ్ఎంఎస్ %డ% ఎస్ బి అగ్నిమాపక, నీటిపారుదల, పర్యాటకం, ఆరోగ్యం, కాలుష్య నియంత్రణ బోర్డు, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మనీనగర్ ఉద్యోగుల హౌజింగ్ సొసైటీ రంగారెడ్డి జిల్లా ఎన్నికల్లో

# ధర్మారెడ్డి ప్యానల్ ఘన విజయం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గచ్చిబౌలిలోని హౌజింగ్ సొసైటీ కార్యాలయంలో ఆదివారం హైదరాబాద్ మనీనగర్ ఉద్యోగుల హౌజింగ్ సొసైటీ రంగారెడ్డి జిల్లా ఎన్నికల్లో కె. ధర్మారెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో మొత్తం నాలుగు ప్యానల్‌లు పోటీ చేయగా, కె.ధర్మారెడ్డి ప్యానల్ గెలిచింది. గత 11 ఏళ్ళ తర్వాత హౌజింగ్ సొసైటీకి ఎన్నికలు జరిగాయి. హౌజింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించాలంటూ గత చాలా ఏళ్లుగా అప్పటి సొసైటీ అధ్యక్షుడికి విన్నవించిన,ఏమాత్రం పట్టించుకోకుండా ఎన్నికలు జరుగకుండా అడ్డుకున్నారని,ఏట్టకేలకు ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించగా, హైకోర్టు ఆదేశాలమేరకు హౌజింగ్ సొసైటీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ప్రక్రియను రెండు నెలల్లోగా పూర్తి చేయాలని హైకోర్టు ప్రత్యేకంగా కో–ఆపరేటివ్ సొసైటీ అధికారులను ఆదేశించడంతో ఏట్టకేలకే సొసైటీకి ఎన్నికలు నిర్వహించవల్సివచ్చింది. ఈ ఎన్నికల్లో జంగయ్య,ఎస్.గోపాల్,కె.ధర్మారెడ్డి,ప్రతాప్‌రెడ్డిలు తమ ప్యానల్‌గా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేయగా, ఈ ఎన్నికల్లో ధర్మారెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది. ఈ అయితే ఎస్.గోపాల్ ప్యానల్‌లోమాత్రం కేవలం ఎస్. గోపాల్ ఒక్కరే గెలువగా, ఆయన మిగతా ప్యానల్ సభ్యులందరు ఓటమి పాలయ్యారు. ఈఎన్నికల్లో మొత్తం 636 మంది సభ్యులు ఉండగా, వారిలో 512 మంది సభ్యులు ఎన్నికల్లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. కె.ధర్మారెడ్డి ప్యానల్‌లో విజయం సాధించిన వారిలో కె.ధర్మారెడ్డి,కరుణాకర్,సత్యనారాయణరెడ్డి,విశ్వనాథం,సురేష్ పోద్దార్,రాంచంద్ర,ఎం.రమాదేవి, శాంతలు ఉన్నారు. మరో మూడు రోజుల్లో ప్యానల్ సభ్యులందరుకల్సి నూతన సొసైటీ కార్యవర్గంను ఏన్నుకుంటారని ధర్మారెడ్డి ప్యానల్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కె.ధర్మారెడ్డి ప్యానల్ సభ్యులు,ఉద్యోగులు పెద్ద ఏత్తున సొసైటీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు నూతనంగా ఏన్నికైన కె.ధర్మారెడ్డి ప్యానల్‌కు పుష్పగుచ్చం అందజేసి,ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు చెప్పారు. అందరూ సహకరిస్తే అభివృద్ధి సాధ్యమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ రాంబాబు, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాము, %యాఎణజ% ప్రెసిడెంట్ రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ రవి యాదవ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సుదర్శన్ నగర్ కాలనీ యూత్ ప్రెసిడెంట్ రమేష్, ఇందిరా నగర్ కాలనీ ప్రెసిడెంట్ అఫ్జల్ తదితర కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు, మెంబర్లు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు 'ఆల్బెండ జోల్' మాత్రలు

### కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నులిపురుగుల నివారణ సమస్యకు చిన్నప్పుడే పిల్లలకు 'ఆల్బెండ జోల్' మాత్రలు వేయించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ సూచించారు. అంత ర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సంద ర్భంగా మౌలాలి యుపీహెచ్ సీ ఆధ్వర్యంలో సోమవారం మౌలాలి జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేట ర్ పాల్గొని విద్యార్థులకు 'ఆల్బెండ జోల్' టాబ్లెట్ లు వేశారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ సునీత శేఖర్ యాదవ్ మాట్లాడుతూ, పిల్లల్లో తరుచుగా వచ్చే నులి పురుగుల సమ స్య నివారణకు 'ఆల్బెండ జోల్' మాత్రలు వేయించటం తప్పని సరి అన్నారు. 2 సంవ త్సరాల లోపు ఉన్న పిల్లలకు సగం టాబ్లెట్, 19 ఏళ్ళ లోపు వయస్సు ఉన్న వారికి 1 టాబ్లెట్ వేయాలని డాక్టర్లు చెబుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు, మౌలాలి యుపీ హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష, సరోజ సిస్టర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఉపకమిషనర్ జకియా సుల్తానా



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంతో ఉంటారని మల్కాజిగిరి సర్కిల్ ఉపకమిషనర్ జకియా సుల్తానా అన్నారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు కురుస్తున్నాయని, సీజనల్ వ్యాధులు పొంచి ఉండే కాలం ఇది అన్నారు. వర్షాకాలంలో సంభవించే విష జ్వరాలు తదితర వ్యాధులను తరిమికొట్టడానికి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటిలోని చెత్తను రోడ్లపై పారవేయకుండా స్వచ్ఛ ఆటో రిక్షా కార్మికులకు అంద జేయాలని కోరారు. వీధులు, పార్కులు, పబ్లిక్ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే దోమల నివారణ చర్యల్లో భాగంగా ఆయిల్ స్ప్రే, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె. మంజుల, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నాగ లింగేశ్వర స్వామి రుద్రాభిషేకంలో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : భక్తి శ్రద్ధలతో భగవంతున్ని ప్రార్థిస్తే ముక్తి మార్గం లభిస్తుందని శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. 3వ శ్రావణ సోమవారం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ధత్తాత్రేయ కాలనీలోని నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన రుద్రాభిషేకం ఉత్సవాల్లో సతీష్ రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నాగభూషణం, శ్రీనివాస్, యాదగిరి, దేవేందర్, యాదగిరి, రామకృష్ణ, నాగార్జున, కరుణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కళ్యాణ్, సాయి గౌడ్, మాధవరెడ్డి, రాజు, మున్నీర్, శ్రీకాంత్, లక్ష్మి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి - ప్రజావాణిలో కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్




మాదాపూర్,మేజర్ న్యూస్ : ప్రజావాణి' కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమంత్ బర్కాడే తో కలిసి నిర్వహించారు జగదీశ్వర్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తానని,తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సయ్యద్ గౌస్,హేమంత్ గౌడ్,చంద్రశేఖర్,పవన్,శ్రీనివాస్ రెడ్డి,కిరణ్,రాహుల్,శ్రవణ్ పాల్గొన్నారు.

## చందానగర్ సర్కిల్ ప్రజావాణికి 12 ఫిర్యాదులు




చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 12 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.అందులో ఇంజినీరింగ్ విభాగంలో 4 , టౌన్ ప్లానింగ్ విభాగంలో 5 ,హెల్త్ అండ్ శానిటేషన్ లో1 ,ఇతర శాఖలకు సంబంధించిన 1 పిర్యాదు అందిందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ ఉపకమిషనర్ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని డీసీ శశికళ తెలిపారు.

**MARRIAGE NOTICE**

No. DUBA/Cons/434/MR/2025-(38)
Dated: 05/08/2025

Mr. KAMAL GODUGULURI
Son of RATNAM GODUGULURI
Resident of FLAT NO 301 PANDURANGA CENTRAL, ROAD NO 09- IV BANDARI LAYOUT, NIZAMPET, MEDCHAL PIN: 500090, TELANGANA, INDIA.
Present Address: AL MANKHOL GOLDEN SANDS 6 BUILDING, FLAT NUMBER 606, DUBAI, UAE.

AND Miss. JULIE GEN EDAGA SARMIENTO
Daughter of GENE FRANCIS R. SARMIENTO
Resident of NABILID ROXAS ZAMBOANGA DEL NORTE, PHILIPPINES.
Present Address: AL MANKHOL GOLDEN SANDS 6 BUILDING, FLAT NUMBER 606, DUBAI, UAE.

Above mentioned Indian national & Filipino national are presently residing in the UAE have given notice of intended marriage between them under the Foreign Marriages Act, 1969. If anyone has any objection to the proposed marriage, he/she should file the same with the undersigned according to the procedure laid down under the Act/ Rules within thirty days from the date of publication of this Notice on Email: cons1.dubai@mea.gov.in, cons3.dubai@mea.gov.in.

Pabitra Kr. Majumder, Marriage Officer
Consulate General of India
P.O.BOX:737, DUBAI (UAE), FAX NO.0097143970453
Email:cons1.dubai@mea.gov.in, cons3.dubai@mea.gov.in

This notice is published under the responsibility of the advertiser

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT KUSHAIGUDA
IN
O.S.No. 619 OF 2025

Between:
1. Smt. Korde Sumithra Devi, W/o Late Ramu Korde, age 66 years, occ: Home maker. 2. Korde Vamshi Babu, S/o Late Ramu Korde, age: 43 years, occ: Software Employee. 3. Korde Varun Babu, S/o Late Ramu Korde, age 41 years, occ: Software Employee,
All three resident of R/o H.No. 21-133/2, Pilot Raj Kumar Road, Uttam Nagar, Safilguda 3rd cross road, Malkajgiri mandal, Medchal-Malkajgiri District, 500047. 4. Laxman Rao Korde, S/o Late Koride Vittalaiah, age 66 years, occ: Retd. Govt. Employee. 5. Koride Rajya Lakshmi, D/o Late Koride Vittalaiah, age 64 years, occ: Home Maker.6. Koride Venkata Ramana, S/o Late Koride Vittalaiah, age 61 years, occ: purohith. 7. Korede Madhusudhan, S/o Late Koride Vittalaiah, age 55 years, occ: Purohith.
All four are resident of H.No. H.No. 13-78, Yadav Nagar, Behind Bank of India, Opp Brindavan colony, Malkajgiri Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana, 500047. ..Plaintiffs
AND
1. Mandal Revenue Officer, Malkajgiri Mandal, Medchal-Malkajgiri District, Telangana.
2. All Concerned. ..Defendants
To,
ALL CONCERNED
Take notice that the Plaintiffs have filed the above suit to declare them as legal heirs and successors of deceased Late Korde Vittalaiah S/o Koride Kodanda Ramaiah who died on 18-12-2020 and the suit stands posted to 10-09-2025. If any person or persons having any Objections or Claims they may appear before the above court on 10-09-2025at 10:30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
(BY ORDER OF THE COURT)
P.V.YADAGIRI SHARMA
ADVOCATE
Phone: 9010686000/9505686000
(COUNSEL FOR THE PLAINTIFFS)

## కోకాపేట్ కొత్త చెరువులో వనమహోత్సవం



గచ్చిబౌలి మేజర్ న్యూస్ : కోకాపేట్‌లోని కొత్త చెరువులో పచ్చదనం పెంపు, చెరువు పునరుద్ధరణ లక్ష్యంగా జెమినీ ఎడిబుల్స్ అండ్ ఫాట్స్ ఇండియా లిమిటెడ్ (జీఈఎఫ్ ఇండియా) ఆధ్వర్యంలో వనమహోత్సవం నిర్వహించారు. హెచ్ఎండిఏ, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ (టీఎస్ఐజి), సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ధ్రువంశ్ ఎన్జీవో భాగస్వామ్యంతో జరిగిన ఈ కార్యక్రమంలో చెరువు చుట్టూ ఔషధ వృక్షాలు నాటారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ వనమహోత్సవాన్ని ప్రారంభించి, పచ్చదనాన్ని పెంపొందించడంలో స్థానికుల సహకారం ముఖ్యమని పిలుపునిచ్చారు. నర్సింఘి మున్సిపాలిటీ కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి, టీఎస్ఐజి డైరెక్టర్ అర్చన సురేష్, లేక్ ప్రొటెక్షన్ సెల్ అధికారి కృష్ణారావు, జీఈఎఫ్ ఇండియా గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ అక్షయ్ చౌధరి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పి. చంద్రశేఖర రెడ్డి, ధ్రువంశ్ ప్రతినిధి మాధులిక చౌధరి తదితరులు పాల్గొన్నారు.చెరువు పునరుద్ధరణలో మొదటి దశలో సోలార్ ఫ్లోటింగ్ ఏరేటర్లు, ఫ్లోటింగ్ ట్రీట్మెంట్ వెట్‌లాండ్స్, చెత్త తొలగింపు, డీసిల్టింగ్, బండ్ మరమ్మతులు, సందర్శకుల సదుపాయాలు, సౌర సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఫలితంగా నీటి నాణ్యత మెరుగుపడి, పక్షుల రాక పెరిగిందని అధికారులు తెలిపారు.

జీఈఎఫ్ ఇండియా ప్రతినిధులు పర్యావరణ పరిరక్షణ తమ కార్పొరేట్ తత్వమని, భవిష్యత్తులో మరిన్ని సుస్థిర సిఎస్ఆర్ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. టీఎస్ఐజి ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యానికి విజయవంతమైన నమూనాగా అభివర్ణించింది.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT HYDERABAD.
O.S. No 3058 of 2025.
Between:
Smt Shabhavathi Sujatha & others. ...Plaintiffs.
And
The Tahasildar/M.R.O and another. ...Defendants.
To
2. All Concerned.
Please take notice that the Plaintiffs herein have filed the above suit vide O.S. No 3058 of 2025 on the file of Hon'ble V Junior Civil Judge City Civil Court Hyderabad, for declaring them as the legal heir of Deceased Shabhavathi Gangaram, and the same stands posted to 28.8.2025, having any objections to any one, for their appearance. You are required to appear on the said date either in person or through your counsel at 10.30 A M. before the above said Hon'ble Court. In case you fail to appear on the above said date, the matter will be decided Ex-parte in your absence.
(BY ORDER OF THE COURT).
M/s. K. Raghu, Snit. Dhanuja
Advocates #3-4-841, Flat no 001, castle Homes, Barkatpura. Hyd-27
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S. No. 1842 OF 2025
Between:
1. Vaddadi Kanaka Durga, W/o. Late. Vaddadi Rama Krishna, Aged about 68 years, OCC: House wife, R/o. # 1-9-285/ /1/9-2, Vidyanagar, Ramnagar Gundu, Adikmet, Hyderabad-500044. 2. Smt. D SVG Prasuna Devi, W/o. D. Sri Venkata Gopala Nagaraju, D/o. Late. Vaddadi Rama Krishna, Aged about 47 years, OCC: House wife, R/o. # 16-10-27/39 51/ SRT, Old Malakpet, Muncipal Colony, Hyderabad - 500036. 3. Smt. Vaddadi Padma Siriha, W/o. Srikanth Koochavaram, D/o. Late. Vaddadi Rama Krishna, Aged about 46 years, OCC: House wife, R/o. # 3-4-526/33, Flat No. 201, NLG, Residency, Barkatpuram Hyderabad-500027 ...Plaintiffs
AND
1. The Tahsildar, Himayathnagar Mandal, Hyderabad District-500020.
2. All Concerned ...Defendants
Whereas the above-named Plaintiffs have filed the above 0.S.No.1842 of 2025 for declaring of Plaintiff No.1, 2, 86 3 are the legal heirs of deceased Late.Vaddadi Rama Krishna as being Wife and Daughters and the said O.S. No. 1842 of 2025 is posted to 01-09-2025.
If anybody have objections for the said 0.S.No.1842 OF 2025, you may appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court, Hyderabad in person or through your counsel on 01-09-2025 at 10:30 am, otherwise the matter will be decided as per law.
(By order of the Court)
M/s. N. RAGHUVEER N. RAJANI
Advocates & Associates
2nd Floor, Rahul Towers, adj.Narayanaguda Metro Station, YMCA, Hyd-29. Ph: 9866462149.

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: LB NAGAR
O.S.NO.606 OF 2025
Between:
1. Siripuram Bhagya Lakshmi, W/o. Late S.Lakshmi Kantha Rao, Age 69 Years, Occ: House Wife, R/o. H. No.9-138/6, Sri Shivanarayanapuram Colony, Badangpet, Balapur Mandal, Rangareddy District, Telangana-500058. 2. Siripuram Keshava, S/o. Late S.Lakshmi Kantha Rao, Age 41 Years, Occ: Advocate,
3. Siripuram Kaumud, S/o. Late S. Lakshmi Kantha Rao, Age 41 Years, Occ: Advocate. 4. Siripuram Vaishnavi, D/o. Late S.Lakshmi Kantha Rao, Age 39 Years, Occ: Private Employee
(All R/o. H. No.9-138/6, Sri Shivanarayanapuram Colony, Badangpet, Balapur Mandal, Rangareddy District, Telangana-500058)
...PLAINTIFFS
AND
1. The Tahsildar, Balapur Mandal Ranga Reddy District, Telangana.
2. All CONCERNED ...DEFENDANTS
TO,
All Concerned,
Please be informed that the aboive named the Plaintiffs have instituted a suit seeking decalaration to declare Plaintiffs as Legal heirs of Late Siripuram Lakshmi Kantha Rao. The said suit is posted on dt.02.09.2025. any party concerned with the present suit may file their Written Statement & Counters and appear before the Hon'ble Court.
Therefore, make it convenient to present yourself either in person or through the authorized agent or advocate if any concers with the litigation before the above mentioned court at 10-30 A.M on dt.02.09.2025. Otherwise the matter will take its due course.
(BY ORDER OF THE COURT)
Sd/- Rohit Reddy, ADVOCATE
#202, Sandhya Enclave,
Dwarakapuri Colony, Panjagutta,Hyderabad.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అవుటి శరణప్ప, ఎంఏ వాజీద్, గోగ్గుల పార్వతి, కొండవీటి వెంకటేశ్వర్ రావు, పింకి వనంలు గతంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన ఆర్థిక సహాయాన్ని సోమవారం కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద 2 లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం పేదలకు కొండంత భరోసాగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహాలు కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సిఎంఆర్ఆఫ్ చెక్కులు అందుకునే ప్రతి లబ్దిదారుని చిరరునవ్వుతో చిరకాల జ్ఞానుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 150 విన్నపాలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి)సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 150 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 60 విన్నపాలు రాగా, జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 90 అర్జీలు వచ్చాయి.అందులో కూకట్ పల్లి జోన్ లో 39, సికింద్రాబాద్ జోన్ 13 , శేరిలింగంపల్లి జోన్ లో 10, ఎల్బీనగర్ జోన్ 11, చార్మినార్ జోన్ లలో 8 , ఖైరతాబాద్ జోన్ లో 9 ఫిర్యాదులు అందాయి.ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.




జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు మంగతాయారు, వేణుగోపాల్, పంకజ, గీత రాధిక, సి సి పి శ్రీనివాస్, అడిషనల్ సి సీపీ గంగాధర్, ప్రదీప్ , చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, డైరెక్టర్ యు బి డి వెంకటేశ్వర్ రావు, ఇరిగేషన్ సి ఈ నిత్యానందం, ఎలక్ట్రిసిటీ ఈ ఈ మమత, డిప్యూటీ సి ఈ ప్రాజెక్టు సంపద, డిప్యూటీ సి ఈ పనస రెడ్డి, ఎస్ ఈ ఎస్ ఎన్ డి పి పి వి రావు, హౌసింగ్ ఈ ఈ లు పి వి రవీందర్, రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఈ ఈ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ సంక్షేమ సంఘం భవనం ప్రారంభం




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో రూ. 60 లక్షలతో నిర్మించిన సంక్షేమ సంఘం భవనాన్ని సోమవారం స్థానిక కార్పోరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నా మాట్లాడుతూ ఈ భవనం కాలనీ ప్రజల సామాజిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలకు శాశ్వత వేదికగా నిలువనుందని అన్నారు. కార్యక్రమంలో శ్రీరామ్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్ రెడ్డి, సాయినాథ్, శ్రీనివాస్ యాదవ్, మోహన్ రెడ్డి, గంజి సత్తయ్య, శివ ప్రసాద్, రమణారెడ్డి, బాలముర ళి, బిజెపి నాయకులు మునగాల హరీష్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, నవీన్ రావు వెంకటరమణ గౌడ్, కడారి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ మల్లికార్జున స్వామి మందిర పాలక మండలి ప్రమాణ స్వీకారం

## ముఖ్యఅతిథిగా హాజరైన పులిపాటి రాజేశ్ కుమార్

చార్మినార్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ పాతబస్తీలోని బహదూర్పురా నియోజకవర్గంలో రామ టాకీస్ కు సమీపంలోనున్న ప్రాచీన దేవస్థానం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయాని కొత్త పాలకమండలి ఎన్నికయింది. సోమవారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో దేవాలయ పాలక మండలి చైర్మన్ గా మాచెర్ల నరేందర్ పాలక మండలి సభ్యులుగా సింగం దేవేందర్ యాదవ్, ఎస్ కృష్ణ, సోమిడి హరి బాబు, కంపే దేవేందర్, కె.సుధా రాణి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ పాలక మండలి ప్రమాణం స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహదూర్పురా నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పులిపాటి రాజేశ్ కుమార్ హాజర



య్యారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులను పులిపాటి రాజేశ్ కుమార్ అభివృద్దిస్తూ కొత్త పాలక మండలి సభ్యులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ ఆధ్వర్యం లో శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధికై పని చెయ్యాలని కోరారు. ఈ సందర్భంగా నూతన పాలక మండలి సభ్యులచే దేవాదాయ శాఖా సుపరిటెండెంట్ సురేందర్, దేవస్థానం ఈవో మహీందర్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేయించారు.

# ఆగస్టు 17న సారీ వాక్

- జేఎన్టీయూ నుండి ఫోరం మాల్ వరకు
- ఫోరం మాల్ నుండి జేఎన్టీయూ వరకు
- విజయవంతం చేయాలి హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షురాలు లక్ష్మి




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: ఈనెల 17వ తేదీన చేనేత కళాకా రులను ప్రోత్సహించాలన్న సదు ద్దేశంతో ఉదయం 6 గంటలకు మూడు కిలోమీటర్ల దూరం వరకు సారీ వాక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని హలో హైద రాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షురాలు లక్ష్మీ కోరారు. వ్యవసాయ వృత్తి తర్వాత రెండవ అతిపెద్ద వృత్తి చేనేత రంగం కావడం చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, ఇందులో భాగంగా జేఎన్టీయూ నుండి ఫోరమ్ మాల్ వరకు ఫోరం మాల్ నుండి జేఎన్టీయూ వరకు సారీ వాక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జేఎన్టీయూ ఆడిటోరియంలో సభ ఇన్ నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 17వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సారీ వాక్ కార్యక్రమంలో పాల్గొనే మహిళలు తప్పనిసరిగా చీర ధరించి ఉండాలని తెలిపారు. చేనేత కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, విశిష్ట అతిథిగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ లు హాజరవుతారని తెలిపారు. తాము నిర్వహించ తలపెట్టిన సారి వాక్ కార్యక్రమానికి సహకరిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ లతోపాటు ఇతర మేధావులు విజ్ఞులు ఆలోచనపరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే వివేకానంద వీరాభిమాని బొబ్బ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు



కొంపల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ కు చెందిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వీరాభిమాని బొబ్బ శ్రీనివాస్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా గత రెండు రోజుల క్రితం ముందస్తుగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలవగా, బొబ్బ శ్రీనివాస్ ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బొబ్బ శ్రీనివాస్ జీవితంలో ఆరోగ్యం, ఆనందం, విజయాలతో నిండిపోవాలన్నారు. మీ ప్రతి రోజు సంతోషభరితంగా సాగాలని, ప్రజా సేవలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు.





ఖైరతాబాద్ డివిజన్ లో గల నిశుల్క్ ప్రభాత్ ఉన్నత పాఠశాల(గవర్నమెంట్ హై స్కూల్) వెజిటేబుల్ మార్కెట్ ఖైరతాబాద్ లో విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను పంపిణీ చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ మస్రత్ హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎం,లు విద్యార్థులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

# అంతరించిపోతున్న మందహెచ్చు కళారూపాలను కాపాడుకోవాలి



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 11 : అంతరించిపోతున్న మందహెచ్చు కళారూపాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ అన్నారు.
భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర మందహెచ్చు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మందహెచ్చు కళాకారుల ప్రథమ కళోత్సవం వేడుకలు రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా

**తెలంగాణ భాష సంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ**

ఆయన మాట్లాడుతూ.. మందహెచ్చులు తెలంగాణాలో ఒక ఆశ్రిత కులమని , యాదవ కులాల వారికి చెందినవారని తెలిపారు. తరతరాలుగా యాదవుల ఇళ్లకు వెళ్లి వారి వంశ చరిత్ర, గోత్రాలు, పుట్టుపూర్వోత్తరాలు చెబుతూ జీవనం సాగిస్తారని వివరించారు. కాటమరాజు కథను పటం ఆధారంగా గానం చేస్తారని తెలిపారు. కళారూపంలో ఒక పెట్టెలో ఉన్న బొమ్మలను ప్రదర్శిస్తూ కథను వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు.
దురదృష్టవశాత్తూ అంతరించిపోతున్న కళారూపాలలో మందహెచ్చు ఒకటన్నారు. కళను ప్రదర్శించే కళాకారుల సంఖ్య కూడా చాలా తగ్గుతూ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని సాంస్కృతిక సంస్థలు, కళాకారులు మందహెచ్చు సంస్కృతిని బ్రతికించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి ఊర సంపత్,మందహెచ్చు కళాకారులకు పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించాలన్నారు. సాంస్కృతిక సారథిలో ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మందహెచ్చు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మల పెద్దిరాజు, గౌరవాధ్యక్షులు బొమ్మల దేవయ్య, ఊర అయిలుమల్లు, ఉపాధ్యక్షులు కడెం వీరమల్లు, కడెం యాకుపాషా, కోశాధికారి కడెం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి పార్శ రాములు, బొమ్మెల నందా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య చికిత్స పొందడానికి 'సీఎంఆర్ఎఫ్' దోహదం : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న పేదలు మెరుగైన వైద్య చికిత్స పొందడానికి 'సీఎంఆర్ ఎఫ్' దోహద పడుతుందని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) కి దరఖాస్తు చేసుకున్న వినాయక్ నగర్ (137) డివిజన్ చెందిన సమతకు రూ 2,20,000, రమేష్ కు రూ,1,80,000 మంజూరైన ఎల్ ఓసీ పత్రాల ను సోమవారం తన క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే, వినాయక్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, సీఎం ఆర్ఎఫ్ సహాయంతో బాధితులకు మెరుగైన వైద్య చికిత్స చేయించుకోవచ్చునని,ఇది పేదలకు ఓ వరమన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన పేదలు సద్వినియో గం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వినాయక్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణగుప్తా, సీనియర్ నాయ కులు గుత్తి రాంచందర్, ఎం ఆర్ శ్రీనివాస్ యాదవ్, యు.సాయిముదిరా జ్, సంపత్ యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# 150 పడకల ఆస్పత్రి ప్రారంభించిన ఏఐఎన్‌యూ

**యూరో-నెఫ్రో చికిత్సల సింగిల్ స్పెషాలిటీలో దేశంలో అగ్రగామిగా నిలిచిన ఆస్పత్రి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: యూరో-నెఫ్రో చికిత్సలపై దృష్టిపెట్టిన భారతదేశంలోనే అతిపెద్ద సింగిల్ స్పెషాలిటీ ఆస్పత్రి చైన్ అయిన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ(ఏఐఎన్‌యూ) హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో తన ప్రధాన ఆస్పత్రిని సోమవారం ప్రారంభించి, సరికొత్త మైలురాయి దాటింది. ఈ కొత్త ఆస్పత్రిలో 150 పడకలు, 4 ఆపరేషన్ థియేటర్లు, 34 డయాలసిస్ బెడ్లు, సంక్లిష్టమైన యూరాలజీ, నెఫ్రాలజీ శస్త్రచికిత్సల కోసం అత్యాధునిక రోబోటిక్ టెక్నాలజీ ఉన్నాయి. దీంతో దేశంలోనే సింగిల్ స్పెషాలిటీ ఆస్పత్రులలో ఇది అతిపెద్ద కార్పొరేట్ ఆస్పత్రిగా నిలిచింది. ప్రపంచ వ్యాప్తంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో యూరలాజికల్ సమస్యలు పెరుగుతున్నాయి.భారతదేశం ముందుంది అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయంతో పాటు జీవితకాలం పెరుగుతుండడంతో దీర్ఘకాల కిడ్నీ వ్యాధి (సీకేడీ) ముప్పు భారతీయులకు చాలా ఎక్కువగా ఉంటోంది. దాంతోపాటు మూత్రకోశ సమస్యలు, కిడ్నీ వ్యాధులు, యూరలాజికల్ క్యాన్సర్ లాంటి కేసులు ఎక్కువవుతూ పురుషులు ,మహిళలు, పిల్లలు అందరినీ ఇబ్బంది పెడుతున్నాయి. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ ఛైర్మన్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ,"యూరలాజికల్ సమస్యలు ఉన్న రోగుల చికిత్సను సమూలంగా మార్చడంలో సాంకేతిక ఆవిష్కరణలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. రోబోటిక్ సర్జరీ, ఎండోస్కోపిక్, లాప్రోస్కోపిక్ సర్జరీలు, 3డి ఇమేజింగ్, ఏఐ వాడకం లాంటివి యూరాలజీ రంగం రూపురేఖలు మారుస్తున్నాయి.శస్త్రచికిత్సల కచ్చితత్వం, సమర్థత వీటివల్ల మరింత పెరిగింది. యూరో-నెఫ్రో చికిత్సలలో అత్యంత కచ్చితత్వం, అత్యాధునిక టెక్నాలజీలతో రోగులు వేగంగా, సురక్షితంగా,మరింత సమర్థంగా కోలుకునేలా చేయడంలో 12ఏళ్ల వారసత్వాన్ని ఏఐఎన్‌యూ బంజారాహిల్స్ ఆస్పత్రి మరింత ముందుకు తీసుకెళ్తుంది అన్నారు. మేం సేవ చేసే వర్గాల ప్రయోజనం కోసం వైద్య విజ్ఞానాన్ని, పరిశోధనను, ఆవిష్కరణలను మరింత ముందుకు తీసుకెళ్తూ, వైద్యపరమైన విజయాలు సాధించే సంస్కృతిని నెలకొల్పుతున్నాం"అని తెలిపారు.ఏఐఎన్‌యూ ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ పీసీ రెడ్డి మాట్లాడుతూ ,"ఏఐఎన్‌యూ ఆస్పత్రి విస్తరణతో మేం యూరాలజీ, నెఫ్రాలజీ లలో ఇంకా లోతుకు వెళ్లి, యూరో-ఆంకాలజీ, ఆండ్రాలజీ, పీడియాట్రిక్ యూరాలజీ, ఫిమేల్ యూరాలజీ లాంటి సబ్ స్పెషాలిటీలపై దృష్టిపెడుతున్నాం. కొన్ని వ్యాధులను త్వరగా గుర్తిస్తే ఇతర వ్యాధులు కూడా రాకుండా ఆపగలం .ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని ఏఐఎన్‌యూ ఆధ్వర్యంలో తెలంగాణలని గ్రామాల్లో ఉచిత స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహిస్తున్నాం. వాటిద్వారా మూత్రం లో ప్రోటీన్ పోవడం, అధిక రక్తపోటు లాంటి ముందస్తు లక్షణాలను గుర్తిస్తున్నాం"అని చెప్పారు.ఏషియా హెల్త్‌కేర్ హోల్డింగ్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ విశాల్ బాలి మాట్లాడుతూ,భారత ఉపఖండంలో పెరుగుతున్న యూరాలజీ,నెఫ్రాలజీ సమస్యల కారణంగా ఈ రంగంలో ప్రత్యేకంగా చికిత్సలు చేయాల్సిన అవసరం ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ విభూషణ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, పద్మభూషణ్ గ్రహీత పుల్లెల గోపీచంద్, హైదరాబాద్ సిపి సివి ఆనంద్ , సీఈఓ సందీప్ గూడూరు లు పాల్గొన్నారు.

# బోయబస్తిలో కార్పొరేటర్ పర్యటన



హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ హిమాయత్ నగర్ డివిజన్లోని బోయబస్తీలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ సమస్యలను కార్పొరేటర్ కు వివరించారు. సమస్యల పై స్పందించిన కార్పొరేటర్ వెంటనే పరిష్కరించాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ పవన్, ఏడి ప్రవీణ్ , వర్క్ ఇన్స్పెక్టర్ రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్, మహేష్, , జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులతో పిల్లలలో అనారోగ్య సమస్యలు

**కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్**




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నులిపురుగులు చిన్నారుల పొట్టలో చేరడం వల్ల తరుచూ అనారోగ్యంతో బాధ పడుతుం టారని, వీటి బారి నుంచి బయట పడా లంటే ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. సోమవారం గౌతంనగ ర్ డివిజన్ మధుసూదన నగర్ లోని విజయమేరీ పాఠశా లలో పీహెచ్ సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ సునీత రాముయాదవ్ మాట్లాడుతూ నులి పురు గులతో పిల్లలు తరచు కడుపునొప్పి అంటూ అన్నం తినకుండా మారాం చేస్తుంటారని తెలిపారు. ఈ సమస్యల నివారణకు 1 నుంచి 19 ఏళ్ల లోపు చిన్నారులు అందరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలన్నారు. చిన్నారులను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేం దుకు తల్లిదండ్రులు, వైద్యాధికారులు సలహా, సూచనలతో మంచి పౌష్టికాహారం అందచేయాలని ఆమె సూచించారు. నులి పురుగుల నిర్మూలనలో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయమేరీ పాఠ శాల కరస్పాండెంట్ భీష్మారెడ్డి, పట్టణ ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏఎన్ఎంలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# టఫే మాసే డైనాస్టార్ పోటీ విజేతల ఎంపిక



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ప్రపంచంలోని అతిపెద్ద ట్రాక్టర్ తయారీదారులలో ఒకటి మరియు భారత దేశంలో ప్రసిద్ధి చెందిన ఫెర్గూసన్ ట్రాక్టర్ల తయారీదారు అయిన ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫే) తన మాసే డైనాస్టార్ పోటీ యొక్క రెండవ ఎడిషన్ సీజన్ 2025 ను విజయవంతంగా ముగించినట్టు వెల్లడించింది. టఫే మాసే డైనాస్టార్ పోటీ యొక్క సీజన్ 2 కోసం 26 రాష్ట్రాలు మరియు 5 కేంద్రపాలిత ప్రాంతాల నుండి 16 వేల కి పైగా అత్యధిక ఎంట్రీలను అందుకున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇది భారతదేశ వ్యవసాయ ప్రదేశం యొక్క అద్భుతమైన వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ ఎంట్రీల సమూహం నుండి, అస్సాం, గుజరాత్, కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు మరియు ఉత్తరప్రదేశ్ అనే 7 రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే 12 మంది ఫైనలిస్టులను ఎంపిక చేశామన్నారు. పాల్గొన్నవారిలో రైతులు, గ్రామీణ వ్యవస్థాపకులు మరియు ఉత్సాహభరితమైన వ్యవసాయ విద్యార్థులు ఉన్నారని, వారు పునాదిస్థాయి ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన సంస్కృతిని ప్రదర్శిర్శించారన్నారు.ఇటీవల జరిగిన గ్రాండ్ ఫినాలేలో, అమ్మకాలు మరియు మార్కెటింగ్, ఆపరేషన్లు మరియు ఉత్పత్తి నిర్వహణ పరిధుల నుండి పరిశ్రమ అనుభవజ్ఞులతో కూడిన ప్రతిష్టాత్మక గ్రాండ్ జ్యూరీని కలిగి ఉందన్నారు. ఫైనలిస్టులను ఆవిష్కరణ, సాధ్యాసాధ్యాలు, సమర్ధత, ఆదాయ ఉత్పత్తి సామర్థ్యం మరియు సామాజిక ప్రభావశీలతల అధారంగా మూల్యాంకనం చేశామని చెప్పారు.ప్రధాన అవార్డును ఐటీ ఉద్యోగి నుండి రైతుగా మారిన కర్ణాటకలోని బెల్గాం నివాసి అవినాష్ దేశాయ్ అందుకున్నారని, మాసే ఫెర్గూసన్ డైనాట్రాక్ 241 శక్తితో నడిచే మొబైల్ స్లర్రీ డీవాటరింగ్ మెషిన్ కోసం ఆయన ఒక వినూత్న ఆలోచనను సమర్పించారన్నారు. ఆయనకు దాదాపు రూ. 8.2 లక్షల విలువైన సరికొత్త ఎం ఎఫ్ 254 డైనా స్మార్ట్ 2 డబ్ల్యూ డీ ట్రాక్టర్ లభించిందన్నారు.రెండవ బహుమతి గా అస్సాంలోని హోజై నివాసి అయిన ప్రతీక్ అగర్వాల్, మూడవ బహుమతిని పంజాబ్ లోని పాటియాలా నివాసి అయిన అమృత్ జోత్ సింగ్ పొందారని, వీరికి 8 గ్రాముల బంగారు నాణెం లభించిందన్నారు.జ్యూరీ ఛాయిస్ అవార్డును అస్సాంలోని కామ్ రూప్ మెట్రోపాలిటన్ నివాసి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ జయకుమార్ కరుప్పుసామికి లభించిందని, ఆయన బహుళార్ధసాధక వ్యవసాయ యంత్రాన్ని ప్రతిపాదించారని, ఆయన 50 గ్రాముల వెండి నాణెం బహుమతిగా అందుకున్నారని చెప్పారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్‌లో విద్యార్థులకు ప్రేరణాత్మక సదస్సు

## ఐత రమేష్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ పారడైస్ లో ఐత రమేష్ ఆధ్వర్యంలో ఆనందబాగ్, మల్కాజిగిరి స్థానిక మాతృశ్రీ విద్యాలయ విద్యార్థుల అభివృద్ధికి ఊతమిచ్చే ఉద్దేశంతో ప్రేరణాత్మక శిక్షణా తరగతిని ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకరు లయన్ శృతి రెడ్డి మోటివేషనల్ ట్రైనర్ విద్యార్థులకు లక్ష్యసాధన, సమయపాలన, స్వీయనమ్మకం సానుకూల దృక్పథం వంటి అంశాలపై విలువైన విషయాలను వివరించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ చంద్రమోహన్ నరేసేపల్లి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సందీప్ ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ పారడై వారికి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ తరగతిని ఎంతో ప్రేరణగా




తీసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్ సుమన్ వేల్పుల, లయన్ కోలపల్లి, లయన్ ఐత రమేష్ లయన్ శ్రీధర్ చందన్ పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యా నికేతన్ పాఠశాలలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం రాఖీ పండుగ





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణా నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతంలో పాఠశాలలో వరలక్ష్మి వ్రతాన్ని, రాఖీ పండుగను పాఠశాల వ్యవస్థాపకులు శిరీష శంకర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు రాఖీ తయారు చేసి పోటీని నిర్వహించారు. విద్యార్థినులు వారి తరగతి గదిలోని అన్నాతమ్ములకు రాఖీలు కట్టి పండగను సంబరంగా జరుపుకున్నారు. ఈ రెండు పండగల విశిష్టతను నాట్య, సంగీత, ఉపన్యాస రూపంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో చక్కగా అందించారు. వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గారు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ & స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలోని బంజా రాహిల్స్ హెూటల్ రెసిడెన్షియల్ పార్క్ పార్క్ హయత్ లో యూజెనిక్స్ ఫిల్మ్‌ఫేర్ గ్లామర్ అండ్ స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 యొక్క తొలి ఎడిషన్‌ను ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం సౌత్ ఇండియా వినోద పరిశ్రమ యొక్క ఆకర్షణీయమైన మరియు స్టైలిష్ వ్యక్తిత్వాలను గౌరవిం చడంలో కొత్త అధ్యాయాన్ని గుర్తించిందనివరల్డ్‌వైడ్ మీడియా డైరెక్టర్, జేఈఎన్‌ఎల్, బీసీసీఎల్ టీవీ %ఒ% డిజిటల్ నెట్‌వర్క్ సిఇఒ రోహిత్ గోపాకుమార్ చెప్పారు. సినిమా రంగం తో పాటు ఫ్యాషన్ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన కళాకారులను గౌరవించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. దేశంలోని పలు నగరాల్లో విజయవంతమైన తర్వాత దక్షిణాదిన తొలిసారిగా ఫిలింఫేర్ గ్లామర్ స్టైల్ అవార్డ్స్ సౌత్ ను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ ప్రయాణంలో యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ భాగస్వామిగా ఉండటం ఎంతో ఉపయోగంగా నిలిచిందన్నారు. ఫిలింఫేర్ ఎడిటర్ ఇన్ చీఫ్ జితేష్ పిళ్ళై మాట్లాడుతూ తాము ఈవెంట్‌లతో దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్ళాము, ఈ సమయంలో, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా ముందుకు వెళ్ళేటప్పుడు అందరి మద్దతు కోసం ఎదురుచూస్తున్నామన్నారు. దక్షిణ భారతదేశం మాకు ప్రత్యేక గుర్తింపునిచ్చిందని, దీని ప్రభావం తెరను మించి, ఫ్యాషన్‌లో సంభాషణలను రూపొందించడం, వ్యక్తిత్వాన్ని ప్రేరేపించడం మరియు దేశవ్యాప్తంగా శైలి కోసం బెంచ్‌మార్క్‌లను ఏర్పాటు చేసిందన్నారు. యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ ఛైర్మన్ ప్రదీప్ సేథి, డాక్టర్ అరిక బన్సాల్ మాట్లాడుతూ యూజెనిక్స్ హెయిర్ సైన్సెస్ వద్ద, టాము ఖచ్చితమైన, కళాత్మకత మరియు ఆవిష్కరణల ద్వారా జుట్టు పునరుద్ధరణలో గ్లోబల్ స్టాండర్డ్స్‌ను ఏర్పాటు చేసామన్నారు. తొలి ఎడిషన్ ఫిల్మ్ ఫేర్ గ్లామర్ %ఒ% స్టైల్ అవార్డ్స్ సౌత్ 2025 యొక్క ఎడిషన్ ఆ స్ఫూర్తికి సరైన వేడుక అని, ఈ భాగస్వామ్యం మాకు ఒక మైలురాయి క్షణాన్ని సూచిస్తుంది అని చెప్పారు. అనూజ్ చార్ వింధ్య విశాకా వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో ప్రముఖ హీరో చిరంజీవి తో పాటు, అల్లు అర్జున్ తదితరులకు అవార్డులు ప్రధానం చేశారు. మ్యాన్ ఆఫ్ స్టైల్,ఇయర్ హాటెస్ట్ స్టార్ ఆఫ్ ది ఇయర్ (మేల్ క్యాటగిరిలో) పొందారు. ప్రముఖ హీరోయిన్ రాషి ఖన్నా, ఆకర్షణీయమైన యూత్ ఐకాన్ (ఫిమేల్ కేటగిరి), స్టైల్ ఐకాన్ అవార్డులు అందుకున్నారు. ఇతర నటులు, టెక్నీషియన్స్ అడవి శేష్, మాలావికా మోహానన్, సిద్ధార్థ్ అదితి రావు హైదారీలు, ప్రగ్యా జైస్వాల్, లక్ష్మి మంచు, సందీప్ కిషన్, భాగ్యశ్రీ, సుధీర్ బాబు, అనిల్ రావిపూడి, నాగ వామ్సీ, చిన్మయి శ్రీపాద, దేవి శ్రీ ప్రసాద్‌ను, అల్లు శిరీష్, సాయి ధరం తేజ్, విజయ్ దేవరకొండ, నవీన్ పోలిషెట్టి తదితరులు అవార్డులు అందుకున్నారు.

# నులి పురుగుల బారి నుంచి పిల్లలను కాపాడుకోవాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నులిపురుగులు పిల్లల ఎదుగుదలపై ప్రభావాన్ని చూపుతాయని, ఎదిగే పిల్లల్లో నులిపు రుగులను నిర్మూలించాలని డాక్టర్ మనోజ్ రెడ్డి అన్నారు. సోమ వారం జాతీయ నులి పురు గుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని పిల్లలకు డి వార్మింగ్ టాబ్లెట్లను అంద జేశారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు నులిపురుగులపై అవగాహన కల్పించి, పిల్లలను ఆరోగ్యంగా ఉంచాలని కోరారు.

# చెరువులలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి : ఆకుల సతీష్







దుండిగల్ మేజర్ న్యూస్ : చెరువులలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ రాధిక గుప్తకి ప్రజావాణిలో ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులను, అధికారాన్ని అడ్డం పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు అడ్డగోలుగా ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమించుకొని అక్రమ అనుమతులు పొందడమే కాకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. గాగిల్లపూర్ నందు ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ కన్స్ట్రక్షన్ నందు ఎండి ఉస్మాన్ కుంట ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ను ఆక్రమించి 8 అక్రమ విల్లాల నిర్మాణం చేపట్టారాన్నారు. సర్వే నెంబర్ 214 నందు రెండు ఎకరాల 50 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణ 18 విల్లాస్, రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై మున్సిపల్ రెవెన్యూ ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు మాత్రం తీసుకోలేదన్నారు. ఈ అక్రమా అనుమతులు నిర్మాణాలపై దుండిగల్ ఎమ్మార్వో, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా అధికారులు చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. తక్షణమే అక్రమ అనుమతులు, నిర్మాణాలపై పూర్తిస్థాయిలో జాయింట్ సర్వే చేసి, ఆక్రమణలు కూల్చివేసి, వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలన్నారు. అనుమతుల్లో, నిర్మాణంలో వీరికి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబరీ ఆంజనేయులు, చందు, శ్రీనివాస్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివి జన్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వెల్ఫేర్ అసో సియేషన్ సభ్యులు సోమవారం మల్కాజిగి రి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి విన తిపత్రం సమర్పించారు. ఈ సమస్య పరిష్కా రానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మె ల్యే, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కాలనీ అసోసియే షన్ సభ్యులు హైదర్, అఫ్రోజ్, ఆరీఫ్, బీఆ ర్ఎస్ నాయకులు గద్వాల వంశీ ముదిరాజ్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.



## చదువులో ప్రతిభ పేద విద్యార్థిని భవిష్యత్తు దాతల సహాయం కోసం ఎదురుచూపు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రతిభ ఉన్నా పేదరికం అడ్డుపడితే, ఒక కల కూలిపోవడానికి ఎక్కువ సమయం పట్టదు. కానీ, సమాజంలో దాతృత్వ హృదయం కలవారు ముందుకు వస్తే, ఆ కల మళ్ళీ రెక్కలతో ఎగరగలదు. అలాంటి ఒక ఆశతో ఈరోజు దాతల కోసం ఎదురుచూస్తోంది జె. అనుష. ఇంటర్మీడియట్‌లో 982/1000 మార్కులు సాధించిన అనుష, కష్టపడి, నిరంతర కృషితో మెగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎడులనపల్లి, ఘట్కేసర్‌లో ఏ ఏ ఐ స్ట్రీమ్‌లో ఇంజనీరింగ్ సీటు సంపాదించింది. కానీ ఆ సీటు కోసం అవసరమైన కళాశాల ఫీజు 63,000, హాస్టల్ ఫీజు 92,000. ప్రభుత్వ రీయింబర్స్‌మెంట్‌గా 35,000 లభించినా, ఇంకా 1,20,000 రూపాయల మేరకు ఖర్చు మిగిలిపోతోంది. ఈ మొత్తం అనుష కుటుంబానికి భరించడం అసాధ్యం. అనుష కుటుంబ పరిస్థితి హృదయ విదారకం. తల్లి కార్పెల్ టన్నెల్ సిండ్రోమ్ వ్యాధితో బాధపడుతూ చేతులతో పనులు చేయలేని స్థితిలో కదల లేకుండా ఉంది. తండ్రి మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలు నిర్వర్తించలేని స్థితిలో ఉన్నాడు . ఇలాంటి పరిస్థితుల్లో అనుష చదువుకు కావలసిన డబ్బు సమకూర్చుడం కుటుంబానికి కష్టసాధ్యం అయ్యింది. “నాకు చదువు మాత్రమే భవిష్యత్తు. నా కలల సాధనకు దాతలు తోడ్పడితే, నేనూ సమాజానికి ఉపయోగపడే స్థాయికి చేరుకుంటాను” అని కంటతడి పెట్టుకుంటూ అనుష చెబుతోంది. ఆమెకు మిగిలిన ఫీజులు చెల్లించేందుకు దాతృత్వం కలిగిన వారు ముందుకు రావాలని, చిన్న సహాయం కూడా ఒక పేద విద్యార్థి జీవితాన్ని మార్చగలదని స్థానికులు కోరుతున్నారు.సహాయం అందించదలచిన వారు తన మేనమామ చంద్రశేఖర్ 9951239437 వారిని తక్షణం సంప్రదించవచ్చు. లేదా మీకు తోచిన ఎంతో కొంత సహాయం చేయడానికి గూగుల్ పే, ఫోన్ పే 9951239437 నెంబర్ కు సహాయం అందించవచ్చు దాతల సహాయం అందిస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు.

సూర్య
www.suryaa.com



## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో వికలాంగుల క్రీడల విభాగంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ సిల్వర్ మెడల్ .. ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే %ు%37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం..టి20 విభాగంలో కె .ఆశిష్ కాంస్య పథకం సాధించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికలాంగుల అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని అన్నారు.. తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని అన్నారు. ఇప్పటికే కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.

# ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేయాలి...

### హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి


కొండాపూర్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ, దేశం కోసం పోరాడిన , పోరాడుతున్న వారిని స్మరించుకుందామని రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం మజీద్ బండలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కన్వీనర్ రాఘవేంద్రరావు అధ్యక్షతన నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రతి ఇంటి పై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్ఠాత్మకం అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు అన్ని ,డివిజన్లలో, బూత్ స్థాయి తిరంగ యాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 10 నుంచి 15 వరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని జాతీయోత్సాహంతో



నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్రరావు ,మనీ భూషణ్ ,నాగుల గౌడ్,ఎల్లేష్,రాధాకృష్ణ, రామరాజు, కేశవులు, స్రవంతి, పద్మ, సరోజ, ఆంజనేయులు, అరవింద్, కిషోర్, లక్ష్మణ్ ,గణేష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయమని, నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. తదనంతరం బౌరంపేట్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల బాబు పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీని కలిసి పూల బోకె ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆకుల బాబును శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# డాక్టర్ అలీ ఖాన్ సౌదీ అరేబియాలో పర్యటన



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ సౌదీ అరేబియాలో అధికారికంగా పర్యటించారు. ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ ఫైసల్ బిన్ అబ్దుల్ మజీద్ అల్ సౌద్‌ను కలిశారు. ఈ సమావేశంలో సౌదీ అరేబియాకు చెందిన పర్యావరణహిత, ఆరోగ్యకర జీవనశైలికి తోడ్పడే సమగ్ర లగ్జరీ హౌసింగ్ ప్రాజెక్టులపై చర్చలు జరిపారు. ఎందుకంటే, డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఎంఏకే ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రొమోటర్, మేనేజింగ్ డైరెక్టర్ కూడా. సౌదీ అరేబియా విజన్ 2030తో ముందుకు సాగుతుంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థకు ఆధునిక, పర్యావరణ పరిరక్షణతో కూడిన సమాజాలకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ ఫైసల్ బిన్ అబ్దుల్ మజీద్ అల్ సౌద్ రియాద్‌లో ఒక ప్రత్యేక విందు ఇచ్చారు. ఈ సందర్భంలో ఇంపాక్ట్ మీనా యాక్సెస్ సర్కిల్ తరఫున డాక్టర్ నవాబ్ మీర్ నాసీర్ అలీ ఖాన్ కు బహుమతి అందజేశారు. ఇది అలీఖాన్ దూరదృష్టి, విజన్ 2030 లక్ష్యాలు సాధించడంలో ఆయన చూపిస్తున్న చొరవకు ఇచ్చారు.

ఈ సందర్భంగా డాక్టర్ నవాబ్ మీర్ నాసీర్ అలీ ఖాన్ సౌదీ అరేబియా అద్భుత ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలిపారు. సౌదీ అరేబియాలో లగ్జరీ హౌసింగ్ ప్రాజెక్టుల అభివృద్ధిలో పాల్గొనేందుకు ఆసక్తి వ్యక్తపరిచారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ఆరోగ్యకర జీవనశైలి పెంపొందించడానికి కృత నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. ప్రిన్స్ అబ్దుల్ అజీజ్ బిన్ ఫైసల్ బిన్ అబ్దుల్ మజీద్ అల్ సౌద్‌ను కజకిస్తాన్‌కు ఆహ్వానించారు. డాక్టర్ అలీఖాన్ సౌదీ అరేబియా, ఇతర ప్రాంతాలలో అభివృద్ధిలో పాలు పంచుకునేందుకు, పరస్పర అవగాహనతో దీర్ఘకాల వ్యాపార భాగస్వామ్యం కోసం ఆసక్తితో ఉన్నారు.

## వర్షాల దృష్ట్యా అత్యవసర సమావేశం నిర్వహించాలి : కార్పొరేటర్ శ్రవణ్

### ప్రజావాణిలో అధికారులను కోరిన కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వర్షాల దృష్ట్యా జీహెచ్ఎంసీ అత్యవసర సమావేశం నిర్వ హించాలని మల్కాజిగిరి డివిజన్ కార్పొరేట ర్ శ్రవణ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ లోనూ, జోనల్ కార్యాలయాలలోనూ నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లా డుతూ ఇటీవల కురుస్తున్న తీవ్ర వర్షా ల వల్ల ఇబ్బందికి గురవుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేకంగా మాన్సూన్ పెట్రోల్ టీమ్స్ ఏర్పా టు చేయాలని మల్కాజిగిరి డిసి సుల్తానా, జోనల్ కమిషనర్ రవికిరణ్ ని కోరారు. ఓల్డ్ మల్కాజిగిరి వ్యాయమశాలలో స్పోర్ట్స్ కోసం బాస్కెట్ బాల్ కోర్ట్, పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కార్పొ రేటర్ షిరిడిసాయి కాలనీలో పర్యటించారు. ఈ కాలనీలో రూ 15 లక్షల అంచనా వ్యయం తో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనుల ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివా స్, అశోక్, మల్లికార్జున్ గౌడ్, మురళీ గౌడ్, నందుయాదవ్, మాధవ్, శ్రీనివాస్, బాబు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వ కలలకు కొత్త వెలుగు ఒయాసిస్ ఫెర్టిలిటీ 'వీల్ ఆఫ్ హోప్'




కొండాపూర్ మేజర్ న్యూస్ : "భారతదేశం భవిష్యత్తు కోసం కుటుంబానికి విలువనిచ్చే" భావనతో ఒయాసిస్ ఫెర్టిలిటీ దేశవ్యాప్తంగా నిర్వహించిన "వీల్ ఆఫ్ హోప్" యాక్టివిటీ, అనేక దంపతుల మాతృత్వ కలలకు కొత్త ఆశను నింపింది. దేశంలోని అన్ని కేంద్రాలలో నెలరోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో 600కి పైగా జంటలు పాల్గొని లబ్ధి పొందాయి. ప్రతి కేంద్రంలో సర్ప్రైజ్ బహుమతులతో కూడిన స్పిన్ వీల్ ఏర్పాటు చేసి, వచ్చిన జంటలను 'స్పిన్ అండ్ విన్' పద్ధతిలో ఆకర్షణీయ డిస్కౌంట్లు, ఉచిత చికిత్స అవకాశాలతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం ద్వారా రూ.41 లక్షలకు పైగా విలువైన డిస్కౌంట్లు అందించగా, బెంగళూరు, ఒడిశా, హైదరాబాద్ కేంద్రాలలో 11 జంటలు ఉచిత ఐవిఎఫ్ చికిత్స గెలుచుకున్నారు. ఈ విజేతలు మాతృత్వ ప్రయాణంలో ఒక అడుగు ముందుకు వేసి, తమ కలను సాకారం చేసుకునే దిశగా పయనమవుతున్నారు. ఒయాసిస్ ఫెర్టిలిటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా జీ రావు మాట్లాడుతూ "మాతృత్వ కలలకు మద్దతు ఇవ్వడం, భారతదేశానికి ఆరోగ్యకరమైన కొత్త తరాన్ని అందించడం మా ప్రధాన లక్ష్యం. సహానుభూతి, శ్రేష్ఠత, సాధికారత మా మార్గదర్శక విలువలు" అన్నారు. ఈ యాక్టివిటీ ద్వారా మాతృత్వాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా, రూ.10,000 నుండి రూ.1,00,000 వరకు ఆకర్షణీయమైన డిస్కౌంట్లు, ఉచిత ఐవిఎఫ్ సైకిళ్లను అందించారు. 2009లో స్థాపించబడిన ఒయాసిస్ ఫెర్టిలిటీ ప్రస్తుతం 19 నగరాలలో 31 కేంద్రాలతో, అధునాతన సంతానోత్పత్తి వైద్య సేవల్లో దేశంలో అగ్రగామిగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 1,00,000 మందికి పైగా ఆరోగ్యవంతమైన శిశువులను ప్రపంచానికి అందించడంలో విజయవంతమైంది. ఐవిఎఫ్, ఐయుఐ, ఐసిఎస్ఐ వంటి ఆధునిక చికిత్సలతో పాటు కౌన్సెలింగ్, డయగ్నస్టిక్స్, పోషక మార్గదర్శకత వంటి సమగ్ర సేవలను అందిస్తూ, శారీరక భావోద్వేగ మద్దతుతో మాతృత్వ ప్రయాణంలో ప్రతి దంపతికి తోడుగా నిలుస్తోంది.

### ఆల్బెండజోల్ మాత్రలతో చిన్నారులలో రోగనిరోధక శక్తిని పెంపు : వంశీ ముదిరాజ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆల్బెండజోల్ మాత్రలు చిన్నారులలో రోగనిరోధక శక్తిని పెంచుతాయని బీఆర్ఎస్ సీనియర్ నాయ కుడు వంశీ ముదిరాజ్ అన్నారు. జాతీయ నులిపురు గుల నివారణ దినోత్సవం సందర్భంగా మౌలాలి యుపీహెచ్ సీ ఆధ్వర్యంలో సోమ వారం ఆర్టీసీ కాలనీ లోని ఆడమ్ స్కూల్, నిస్సీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన వంశీ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్నారులు అప్పుడప్పుడు ఆటలు ఆడుకునే సమయం లో తెలియక మట్టి తింటుంటారని తద్వారా బ్యాక్టీరియా వృద్ధి చెంది కడుపు నొప్పి వస్తుంటుందన్నారు. దీని నివారణకుఆల్బెండజోల్ మాత్రలు చక్కగా ఉపయోగ పడతాయన్నారు. తెలంగాణ ఉద్యమ నేత మహ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ, ఆల్బెండ జోల్ మాత్రలు చిన్నారులలో రక్తహీనతను నివారిస్తుందన్నారు. 1 నుంచి 19 సంవత్స రాలలోపు ఉన్న పిల్లలు అందరూ తప్పని సరిగా ఈ మాత్రలు వేసుకోవాలని ఆయన సూచించారు. మౌలాలి యుపీహెచ్ సీ వైద్య సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాను సారం పీహెచ్ సీ ఆధ్వర్యంలో చిన్నారులకు ఈ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. ప్రభు త్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ ఈ కార్యక్రమం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మారుతీ ప్రసాద్, ఏఎన్ ఎం జ్యోతి, ఆశ వర్కర్ శిరీష, స్వప్న, సోషల్ వర్కర్ షబానా ఖాన్ తదిత రులు పాల్గొన్నారు.

# బస్తీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

▶▶ నిర్లక్ష్యం చేస్తే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటాం

▶▶ బస్తీలను క్షేత్ర స్థాయిలో సందర్శించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని బస్తీల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం ఉదయం మేయర్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతితో కలిసి జూబ్లీ హిల్స్ సర్కిల్‌లోని అంబేద్కర్ నగర్, ఉదయ్ నగర్ బస్తీల్లో క్షేత్ర పర్యటన నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి మేయర్ ఆదేశాలు జారీ చేశారు. వ్యర్థాల తొలగింపులో నిర్లక్ష్యం ప్రదర్శించే పారిశుద్ధ్య సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బస్తీల్లో నిర్మాణ వ్యర్థాలు ఇష్టారీతిన పడేసే వారిని కఠినంగా చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు.

అంబేద్కర్ నగర్‌లో నాలా వద్ద కొంత భాగం కూలిన రక్షణ వాల్ వద్ద ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా తక్షణ ప్రత్యామ్నాయ రక్షణ చర్యలు చేపట్టాలని మేయర్ చెప్పారు. ఈ రెండు బస్తీల్లో రోడ్ల వెంబడి ఉన్న నిర్మాణ వ్యర్థాలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులు,సిబ్బంది నీ ఆదేశించారు.

వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించండి బంజారా హిల్స్ 1 రోడ్డు మార్గంలో విరించి ఆసుపత్రికి సమీపంలో మహేశ్వరి టవర్స్ ప్రాంతంలో ఇటీవలే రోడ్డు పైన స్లాబ్ కుంగిపోయి, భూమి లోపలికి కూరుకుపోయిన ప్రదేశాన్ని మేయర్ పరిశీలించారు. రూ.65 లక్షలతో 19 మీటర్ల మేర ఆర్ సీసీ స్లాబ్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినందుకు వెంటనే పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మేయర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. సత్వరమే స్పందించి పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు చేసిన మేయర్ కు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

క్షేత్ర సందర్శన లో మేయర్ వెంట చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

## రూ. 7 కోట్ల 27 లక్షలతో అభివృద్ధి పనులకు

# ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు



కొండాపూర్,మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి, ఓయూ కాలనీ, పార్క్ అవెన్యూ, హనీఫ్ కాలనీ,ప్రేమ్ నగర్ %ఙూ% బ్లాక్, ప్రేమ్ నగర్ %దీ% బ్లాక్, సిద్దిక్ నగర్, గచ్చిబౌలి ఎంపీపీ పాఠశాల, దుర్గం చెరువు గేట్ వద్ద ,దర్గా సాయి నగర్, కాలనీలలో రూ. 7 కోట్ల 27 లక్షల రూపాయలతో చేపడుతున్న సీసీ రోడ్ల, పాఠశాల భవనం నిర్మాణం పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్,రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లా డుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులను నాణ్యతతో సకా లంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసి యేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల కళ్ళుగప్పి

# రోడ్డు కబ్జా చేసి అక్రమ నిర్మాణం

▶▶ మొద్దు నిద్రలో అనుమతులిచ్చిన అవినీతి అధికారులు

▶▶ కాసులకు కక్కుర్తి పడి సహకరిస్తున్న అవినీతి అధికారులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లిలో కోట్లు విలువ చేసే కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. ఓ భారీ నిర్మాణ సంస్థ హౌసింగ్ బోర్డ్ స్థలాన్ని అప్రోచ్ రోడ్డుగా చూపించి తప్పుడు పత్రాలతో భారీ నిర్మాణ అనుమతులు తీసుకున్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ వైపు చెరువు బఫర్ జోన్, మరో వైపు అసలు లేని రోడ్డును చూపిస్తూ నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేసుకున్న బడా నిర్మాణ సంస్థ కు జీహెచ్ఎంసీ అధికారులు అందిన కాడికి దండుకొని అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తోంది. హౌసింగ్ బోర్డు భూమిని 40 ఫీట్ల రోడ్డుగా చూపిస్తూ బడా నిర్మాణ సంస్థతో పాటు అక్కడే గతంలో నిర్మించిన మూడు అపార్ట్మెంట్ బిల్డర్లు, తాజాగా నిర్మిస్తున్న భారీ ప్రాజెక్టు నిర్మాణ దారులు జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొందినట్లు తెలుస్తోంది. మూసాపేట్ సర్కిల్ పరిధిలోని బాలాజీనగర్ డివిజన్ ఖైత్లాపూర్ సమీపంలో హౌసింగ్ బోర్డు శాఖకు సంబంధించిన స్థలాన్ని గౌతమ్ సాయి నిర్మాణ సంస్థ రోడ్డుగా చూపిస్తూ నిర్మాణ అనుమతులకు దరఖాస్తు చేసుకుంది. ఫైల్ నంబర్ (003143/ జీహెచ్ఎం సీ/1543/ జేపీఎల్1/2023–బీపీ) సుమారు 3 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్, స్టిల్ట్, 5 ఫ్లోర్లుగా 5 బ్లాకుల నిర్మాణానికి 2023, మార్చిలో దరఖాస్తు చేసుకుంది. దీంతో జీహెచ్ఎంసీ అధికారులు ఏప్రిల్ 2024లో అనుమతులు మంజూరు చేశారు. సదరు నిర్మాణ సంస్థ తమ వెంచర్ లో నిర్మాణ పనులు ప్రారంభించి ఏడాది పూర్తయింది. ఇదిలా ఉండగా తాజాగా హౌసింగ్ బోర్డు అధికారులు తమ భూములను పరిరక్షించుకునేందుకు చేపట్టిన చర్యల్లో భాగంగా ఖైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 911, 912/ పీ, 913/పీ, 940, 944/ పీ. 941/ ఫ్రీ.936, 990, 993, 926, 930.934, 939.935,971,925 సర్వే నంబర్లలో లేఔట్ వేయకుండా మిగిలిన సుమారు 37 ఎకరాల భూమిని పరిరక్షించేందుకు ఫ్రీఫ్రా బికేటెడ్ వాళ్లతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని రోజుల క్రితం సర్వే నంబర్ 939లో భూ మిలో ఫెన్సింగ్ ఏర్పాటు పనులను గౌతమ్ సాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు అడ్డుకున్నారు. దీంతో ప్రభుత్వ భూమిని రోడ్డుగా చూపించి సదరు నిర్మాణ సంస్థతో పాటు గతంలో నిర్మించిన మూడు అపార్ట్ మెంట్ బిల్డర్లు జీహెచ్ఎంసీ నుంచి అనుమతులు పొందినట్లు అధికారులు గుర్తించారు. ఇదిలా ఉండగా నిర్మాణ సంస్థతో పాటు, గరుడ రెసిడెన్సీ అపార్ట్మెంట్ వాసులు కొందరు హైకోర్టును ఆశ్రయించి ఫెన్సింగ్ నిర్మాణ పనులను నిలిపి వేయాలని డబ్ల్యూపీ నంబర్ 10633/2025, 10638/ 2025 ద్వారా అప్పీలు చేశారు. అందిన కాడికి దండుకొని అను మతులు మూసాపేట్ సర్కిల్ పరిధిలోని ఖైత్లాపూర్ సమీపంలోని సర్వే నంబర్ 988, 991లలోని సుమారు మూడు ఎకరాల స్థలంతో పాటు పక్కనే ఉన్న 937/ఏ. 938/ఏ సర్వే నంబర్లలో




నిర్మాణాలు పూర్తయిన రెండు అపార్టుమెంట్లు, చివరి దశ నిర్మాణంలో ఉన్న ఒక అపార్ట్మెంట్ కు జీహెచ్ ఎంసీ అధికారులు నిర్మాణ అనుమతులు మంజూరు చేసినట్లు తెలుస్తోంది. కనీసం ఫీల్ విజిట్ చేయకుండా స్థానిక రాజకీయ పలుకుబడి, మామూళ్ల మత్తులో అనుమతులు జారీ చేసినట్లు అర్థమవుతున్నది. హౌసింగ్ బోర్డు శాఖకు చెందిన భూమిని 40 ఫీట్ల రోడ్డుగా చూపించగానే కండ్లు మూసుకొని అధికారులు అనుమతులు మంజూరు చేయడం విశేషం. బఫర్ జోన్ లోనే నిర్మాణానికి అనుమతులు ఖైత్లాపూర్ లోని కాముని చెరువు బఫర్ జోన్ పరిధిలో సర్వే నంబర్ 988, 991లుఉన్నట్లు రికార్డుల్లో ఉండగా జీహెచ్ఎంసీ అధికారులు కనీసం చెరు వును పరిశీలించకుండా అనుమతులు జారీ చేసినట్లు తెలుస్తుంది. చెరువు బఫర్ జోన్ లో నిర్మాణ సంస్థ నిర్మాణ పనులు చేపడుతుంటే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఇప్పటి వరకు అటు వైపు కన్నెత్తి చూడక పోవడం పట్ల పలు అనుమానాలకు కలుగుతున్నాయి. ఓ వైపు బఫర్ జోన్, మరో వైపు హౌసింగ్ బోర్డు భూమిని కబ్జా చేసిన గౌతమ్ సాయి ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ నిర్మాణ సంస్థకు జీహెచ్ఎంసీ అధికారులు నిర్మాణ అనుమతులు ఇవ్వడంపై నియోజకవర్గంలో స్థానికులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వ ఆస్తులను కాపాడుతాం, చెరువులను పరిరక్షిస్తామంటూ హైడ్రా అధికారులు తమ దూకుడు పెంచి నగరంలో పలు చోట్ల కూల్చివేతలు చేపడుతున్నప్పటికీ ఖైత్లాపూర్ లో హైడ్రా అధికారులు కనుచూపు మీద కూడా కనిపించకపోవడం విచారకరం. కాముని చెరువు బఫర్ జోన్లో నిర్మాణం, హౌసింగ్ బోర్డు భూమిని కబ్జా చేసిన గౌతమ్ సాయి ఇన్ఫ్రాస్టక్చర్స్ నిర్మాణ సంస్థపై హైడ్రా అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

▶▶ వరుణ్ డెవలపర్స్ సహకారం హర్షణీయం

▶▶ నేషనల్ ప్రామినెన్సీ అవార్డ్స్ ప్రోగ్రామ్‌లో డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఏ వన్ మీడియా చైర్మన్ అభినవ్ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్ ప్రసాద్ ల్యాబ్‌లో ఆదివారం సాయంత్రం నేషనల్ ప్రామినెన్స్ అవార్డ్స్ 2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్, వరుణ్ డెవలపర్స్ చైర్మన్ డా. కె.రమేష్ నాయుడు, అడ్వైజర్, స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ఉన్నతమైన స్థానాల్లో రాణిస్తున్న ప్రముఖులకు నేషనల్ ప్రామినెన్స్ అవార్డ్స్ లను డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సం దర్భంగా కార్యక్రమ నిర్వహణకు తన వంతు సహకారం అందించిన వరుణ్ డెవలపర్స్ చైర్మన్ డా. కె.రమేష్‌నాయుడు అభినందనీయులని, సమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యత అని డిప్యూటీ స్పీకర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మంచి కార్యక్రమాలకు సహకరిస్తే అంతా మంచే జరుగుతుందని, వరుణ్ డెవలపర్స్ మరింత అభివృద్ధి సాధించాలని, సమాజ హిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో వరుణ్ వరుణ్ డెవలపర్స్ క్రియేటివ్ హెడ్ సిహెచ్. ఎస్. శ్రీనివాస్, మార్కె టింగ్ డైరెక్టర్స్ సంధ్య, బాల్‌రాజ్, వెంకటేష్, బాలక్రిష్ణ, మార్కెటింగ్ అసోసియేట్స్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# విశ్వ వేదికపై గీతం అధ్యాపకుల శోధన

## కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ జర్నల్‌లో గీతం అధ్యాపకుల పరిశోధనా వ్యాసం ప్రచురణ



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ,కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈ సీఈ) అధ్యాపకులు వి. శివ ప్రసాద్, ప్రొఫెసర్ కె. మంజు నాథాచారి సంయుక్తంగా రచించిన పరిశోధనా వ్యాసం ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ ప్రెస్ యొక్క ప్రఖ్యాత పీర్-రివ్యూడ్ జర్నల్- ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ మైక్రోవేవ్ అండ్ వైర్ లెస్ టెక్నాలజీలో ప్రచురితమైనట్టు సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. 'ట్రిపుల్ బ్యాండ్ సర్క్యులర్ క్వార్టర్ మోడ్ సబ్ స్ట్రేట్ ఇంటిగ్రేటెడ్ వేవ్ గైడ్ యాంటెన్నా రూపకల్పన, విశ్లేషణ' పేరిట వారు వెలువరించిన పరిశోధనా వ్యాసం ఈ ఘనత దక్కించుకున్నట్టు తెలియజేశారు.గీతం, కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రెస్ మధ్య ట్రాన్స్ ఫార్మేటివ్ ఒప్పందం కింద శివప్రసాద్ తొలిసారి వంద శాతం వ్యాస ప్రచురణ రుసుము (ఆర్టికల్ ప్రాసెసింగ్ ఛార్జ్ %-% ఏపీసీ) మినహాయింపు ను పొందినట్టు వివరించారు. ఈ పరిశోధనా పత్రం గోల్డ్ ఓపెన్ యాక్సెస్ కింద ప్రచురితమైనందున, ప్రపంచ వ్యాప్త పరిశోధకులు,పరిశ్రమ నిపుణులు ,విద్యావేత్తలకు అందుబాటులో ఉందని పేర్కొన్నారు. దీనిపై వ్యాస రచయితల్లో ఒకరైన శివప్రసాద్ స్పందిస్తూ,'ఈ అవకాశం మా అధ్యయనాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశోధకులతో పంచుకోవడానికి, ఆవిష్కరణలను వేగవంతం చేయడంలో ఓపెన్ యాక్సెస్ విలువను బలోపేతం చేయడానికి వీలు కల్పించిందని వ్యాఖ్యానించారన్నారు.ఈ పరిశోధన మైక్రోవేవ్, వైర్ లెస్ టెక్నాలజీలలో పురోగతికి దోహదపడుతుందని, అత్యాధునిక పరిశోధన, అంతర్జాతీయ విద్యా సహకారానికి గీతం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తోందని తెలిపారు.విశ్వ యవనికపై గీతం బావుటా ఎగురవేసిన ఈ ఇద్దరు అధ్యాపకులను గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి, పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సిబ్బంది అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కామిక్ కాన్ ఇండియా 2025-26 సీజన్ ప్రారంభానికి అంతా సిద్ధం

## ప్రపంచం నలుమూలల నుంచి అతిథులు రాక.అద్భుతమైన కాస్‌ప్లే పోటీలు

అమీర్ పేట,మేజర్ న్యూస్: అతిపెద్ద పాప్ కల్చర్ వేడుక అయిన కామిక్ కాన్ ఇండియా తన 13వ ఎడిషన్, 2025-26 సీజన్‌ను ప్రారంభించడానికి సిద్ధమైందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్ అక్టోబర్ 31 నుంచి నవంబర్ 2 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని అన్నారు.దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పాప్ కల్చర్ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్,ఈ సీజన్‌కు ఆతిథ్యం ఇవ్వడం విశేషం. కామిక్ కాన్ ఇండియా చాలా నెలల పాటు దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో జరుగుతుంది.ఇందులో కామిక్స్,కాస్‌ప్లే, గేమింగ్, సినిమాలు,టీవీ షోలు,యానిమే, ఇతర పాప్ కల్చర్ అంశాలను ఒకేచోట చేర్చి అభిమానులను అలరిస్తారు.ముఖ్యంగా హైదరాబాద్‌లోని అభిమానుల కోసం ప్రత్యేకంగా కొన్ని ఏర్పాట్లు చేశారు.ఇందులో మీరు ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే ప్రముఖ అతిథులను కలవవచ్చు.అలాగే, ప్రత్యేకమైన స్టాండ్-అప్ కామెడీ, మ్యూజిక్ షోలు ఆస్వాదించవచ్చు.అంతేకాకుండా, మార్కెట్‌లో కొత్తగా విడుదలయ్యే వస్తువులను కొనుగోలు చేయవచ్చు.ఇంటరాక్టివ్ ఫ్యాన్ జోన్స్‌లో పాల్గొని, దేశంలోనే అత్యుత్తమ కాస్‌ప్లేయర్లను చూసే అవకాశం కూడా లభిస్తుంది.ఇదంతా అభిమానులకు ఒక గొప్ప అనుభూతినిస్తుంది.హైదరాబాద్‌తో కామిక్ కాన్ ఇండియా ప్రతి నగరంలోని అభిమానుల ఆసక్తులకు తగ్గట్లుగా ప్రముఖ సెలబ్రిటీలు, అతిథులను తీసుకువస్తున్నాం. అలాగే,అభిమానులు ప్రత్యేక అనుభూతి పొందేందుకు అద్భుతమైన ఏర్పాటు చేస్తున్నాం. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పాప్ కల్చర్ స్టార్లు,భారతదేశంలోని గొప్ప కాస్‌ప్లేయర్లు, ఉత్తేజపరిచే ఈ-స్పోర్ట్స్ పోటీలు, ప్రత్యేకమైన ప్యానెల్ డిస్కషన్స్, లాంచ్‌లు ఇలా చాలా అంశాలు ఈ సంవత్సరం కామిక్ కాన్‌లో ఉంటాయి.2025-26 సీజన్ అభిమానులందరికీ ఒక పండుగలా ఉంటుంది" అని తెలిపారు.

# అపోలో మెడికల్ కాలేజీలో ఆధునిక సౌకర్యాలతో ఏసీ బ్లాక్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్ అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్, అపోలో మెడికల్ కాలేజీలో ఆధునిక సౌకర్యాలతో కొత్త ఎయిర్ కండీషన్డ్ బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సంగీతా రెడ్డి మాట్లాడుతూ ఈ విభాగంలో అధునాతన అవుట్‌పేషెంట్ సేవలు, రోగులకు అనుకూలమైన సౌకర్యాలు, మెరుగైన బోధనా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రోగి కేంద్రిత వాతావరణంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించాలన్న మా నిబద్ధతకు ఈ బ్లాక్ ఒక నిదర్శనమన్నారు. ఆధునిక వసతులు, అవుట్‌పేషెంట్ విభాగాలు, ఆధునిక బోధన గదులతో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ తన వైద్య, విద్యా ప్రతిభను మరింత బలోపేతం చేస్తుందన్నారు. మౌలిక వసతుల కంటే ఎక్కువగా 'సర్వీస్ విత్ ఏ స్మైల్' అనే అపోలో వారసత్వం మమ్మల్ని ముందుకు తీసుకు వెళుతుందన్నారు. చేసే ప్రతి పనిని మనస్సు పెట్టి చేస్తామన్నారు. ఈ కొత్త బ్లాక్ వల్ల రోగుల రాకపోకలు సజావుగా జరుగుతాయన్నారు. ప్రత్యేక వైద్య సేవల విస్తరణ, అండర్‌గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు అధునాతన అధ్యయన వాతావరణం కలుగుతుందన్నారు. సింగరేణి హెల్ప్‌డెస్క్ ద్వారా సింగరేణి ఉద్యోగులకు వేగవంతమైన, వ్యక్తిగత సహాయం అందించబడుతుందన్నారు. దీని ద్వారా రెండు సంస్థల మధ్య సహకారం మరింత బలపడుతుందని చెప్పారు.సింగరేణి హెల్ప్‌డెస్క్ ప్రారంభం సింగరేణి ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన సింగరేణి హెల్ప్‌డెస్క్ ను సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బాలరాం ప్రారంభించారు. ఈ హెల్ప్‌డెస్క్ ద్వారా సింగరేణి ఉద్యోగులు, ఆయా కుటుంబాలకు సులభంగా ఆరోగ్య సేవలు, సహాయం అందించబడుతుంది. ఈ కార్యక్రమంలో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ డీన్ డాక్టర్ కే మనోహర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ అపర్ణా రెడ్డి, సింగరేణి కొల్లియరీస్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ బాలకోటయ్య కసుకుర్తి, అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అబ్దుల్ వాసీ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి నిధులు మంజూలు చేయండి

## జిహెచ్‌ఎంసి కమీషనర్‌కు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వినతి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ సమస్యల పరిష్కారానికి, కాలనీల అభివృద్ధి కోసం నిదులు మంజూరు చేయాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలకు కనీస మౌళిక సదుపాయలు కల్పించాల్సిన అవసరం ఉందని, కాలనీలలో నూతన రోడ్లు, పార్కుల స్థలాలకు ప్రహారీ గోడలు, సంక్షేమ సంఘం భవనాల నిర్మాణాలకు నిధులు కావాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ కమీషనర్‌కు వివరించారు. సానుకూలంగా స్పందించిన కమీషనర్ త్వరలోనే ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, కావాల్సిన నిధులు మంజూరు చేయించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని కార్పోరేటర్ తెలిపారు.

## ప్రజా పాలనలో ప్రజల వద్దకే ప్రభుత్వం : కాంగ్రెస్ నేతలు



అమీర్ పేట,మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజల వద్దకే ప్రభుత్వం వస్తుందని అమీర్ పేట డివిజన్ కాంగ్రెస్ నేతలు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా అమీర్ పేట డివిజన్ లో పర్యటించిన నేపథ్యంతో ప్రత్యేక సమావేశాన్ని వారు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డికి సనత్ నగర్ నియోజకవర్గం అంటే ప్రత్యేక అభిమానం ఉందన్నారు. అందుకే తానే అమీర్ పేట డివిజన్ లోని వరద ముంపు ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి ప్రజల సమస్యలతో పాటు ముంపు కారణాలను తెలుసుకున్నారని చెప్పారు. ఆయన పర్యటనతో డివిజన్ లో దశాబ్దాలుగా నెలకొన్న నాలా సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. బల్కంపేట, గంగుభాయి బస్తీ, బుద్ధనగర్ లలో సీఎం పర్యటన చరిత్రలో నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. చిన్నా పెద్ద అందరితో ఆయన మాట్లాడటం నివాసితులకు ఎంతో ధైర్యం ఇచ్చిందన్నారు. ఆకస్మిక పర్యటనలో అతి సాధారణ వ్యక్తిగా వ్యవహరించిన ముఖ్యమంత్రి ప్రజల గుండెల్లో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఇలాంటి ముఖ్యమంత్రిని చూడటం చరిత్రలో ఇదే మొదటిసారి అని భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నవీన్ రాజు, రవీందర్, కటకం భాస్కర్, సత్యనారాయణ యాదవ్, గోదాస్ నవీన్, మహేష్, నరేష్, సాయి గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు

## స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ పరిధిలో స్థానిక సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని కార్పొరేటర్ నరసింహారెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని పలు కాలనీలో ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించారు. సరస్వతి నగర్ కాలనీలో మొరుగు ప్రవహిస్తుందని, బీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. చింతలకుంట దర్గా, సరస్వతి నగర్ ఎస్ ఎన్ ఆర్ అపార్ట్మెంట్ రోడ్డు నుంచి మనసురాబాద్ పెద్ద చెరువు మెయిన్ గేట్ వరకు రోడ్డు విస్తరణ చేపడతామని చెప్పారు. వినాయక నగర్ సహా పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాలనీవా సులు శేఖర్ రెడ్డి, వేమారెడ్డి, జంకిలాల్, దయాకర్ రెడ్డి, శంకర్, నరేష్, శ్రీనివాస్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిర్లాను లీక్‌ప్రూఫ్ పైప్స్ నూతన సాంకేతిక మార్కెటింగ్ ప్రచారం

హైదరాబాద్, మేజర్ న్యూస్: బహుళ బిలియన్ డాలర్ల విలువ గల %జఖూా% బిర్లా గ్రూప్ లో భాగమైన బిర్లాను, తన తాజా బ్రాండ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం ఒక శక్తివంతమైన హామీపై ఆధారపడినది: "బిర్లాను లీక్‌ప్రూఫ్ పైపులతో అనంతమైన మనశ్శాంతి". ఈ ప్రచారం వినియోగదారుల ప్రధాన సమస్య అయిన లీకేజ్ సమస్యను పరిష్కరించడంపై దృష్టి సారిస్తుంది. దీర్ఘకాలిక విశ్వసనీయతపై నెలకొన్న అనుమానాలను తొలగిస్తూ, బిర్లాను లీక్‌ప్రూఫ్ పైపులను నమ్మదగిన పరిష్కారంగా ఆవిష్కరిస్తుంది. బిర్లాను పైపులు ఆధునిక ఆవిష్కరణలు, నాణ్యత ప్రథమ ఉత్పత్తి విధానాలు, భవిష్యత్ ఆవశ్యకతలకు అనుగుణంగా రూపొందించిన ఉత్పత్తి శ్రేణితో సురక్షితమైన, దీర్ఘకాలిక ప్లంబింగ్ వ్యవస్థలకు నాయకత్వాన్ని చాటుతున్నాయి. బిర్లాను చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పియూష్ బచ్లాస్ మాట్లాడుతూ, ఈ ప్రచారం మమ్మల్ని నిజంగా విభిన్నంగా చేసే విషయాలను సంగ్రహిస్తుంది - లీక్‌ప్రూఫ్ పనితీరు యొక్క వాగ్దానం మరియు మా కస్టమర్లు ప్రతిరోజూ బిర్లా పేరుపై ఉంచే నమ్మకం. లీకేజీ వినియోగదారులకు నిరాశపరిచే మరియు పునరావృతమయ్యే ఆందోళనగా ఉండటంతో, ఈ ప్రచారం ప్రేమపూర్వక పద్ధతిలో పరిష్కారాన్ని అందించడానికి ఇద్దరు పిల్లల మధ్య సంభాషణను ఉపయోగిస్తుంది. బిర్లాలో, స్థిరమైన డిజైన్ మరియు కఠినమైన నాణ్యతతో ఖచ్చితమైన ఆవిష్కరణలను కలపడం ద్వారా మేము మనశ్శాంతిని సృష్టిస్తాము. క్లిష్టమైన సమస్యను పరిష్కరించడమే కాకుండా భవిష్యత్ నీటి నిర్వహణ పరిష్కారాల కోసం టోన్‌ను సెట్ చేయడం ద్వారా వినియోగదారులతో మరింత అర్థవంతమైన రీతిలో కనెక్ట్ అవ్వడానికి ఈ ప్రచారం మా నిబద్ధత."ఈ లైట్-హార్టెడ్ చిత్రం %ణణదీ% ముద్రా కల్పించి, మీడియా అప్‌డేట్ బాధ్యతను మ్యాడిసన్ నిర్వహిస్తోంది.బిర్లాను బ్రాండ్ యొక్క ప్రధాన వాగ్దానం "నో లీకేజ్" ఆధారంగా, ఈ ప్రచారం ఆ వాగ్దానాన్ని ఒక ఉపమానం మరియు హాస్య కథనం ద్వారా ప్రదర్శిస్తుంది. కథలో ఇద్దరు అల్లరి పిల్లలు ఉన్నారు. వారు తమ రహస్యాలను పైపు ద్వారా పంచుకుంటారు. ఇది భారతదేశంలో సురక్షితమైన పైపులను అందించడానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఈ ప్రచారం టెలివిజన్, ఓటీటీ , డిజిటల్, ఓఓహెచ్, బిటిఎల్ యాక్టివేషన్‌లను విస్తరించి ఉన్న ఇంటిగ్రేటెడ్ మీడియా వ్యూహం ద్వారా అమలు చేయబడుతోంది, ఇది పట్టణ మరియు గ్రామీణ మార్కెట్లలో విస్తృతమైన చేరువ, ప్రభావాన్ని నిర్ధారిస్తుంది.

# తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూట్‌లో విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు అందజేసిన డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా.బి. వేంకటే శ్వర్‌రావు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃరంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూట్‌లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. బి. వేంకటేశ్వర్‌రావు పంపిణీ చేశారు. అనంతరం డా. బి. వేంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఒకటినుంచి 19 ఏళ్ళ సంవత్సరాల వయస్సుగల పిల్లలందరికి అంగన్‌వాడి కార్యకర్తలచే సబ్ సెంటర్లలో ఏ.ఎన్.ఓ.,ఆశా వర్కర్లచే మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ మాత్రలను తీసుకోవడంవల్ల చిన్నారుల్లో ఆలసట, బలహీనత,కడుపునొప్పివంటి సమస్యలకు స్వస్తి పలకవచ్చున్నారు. పిల్లల్లో శక్తి సామర్థ్యం పెరగడమేగాక ఆకలి పెంపొందిస్తుందన్నారు. ఈ నులి పురుగులు పిల్లల్లో పాద రక్షలు లేకుండా ఆడడం,బహిరంగ మల విసర్జన,మురికి చేతులద్వారా సోకుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రత్యేకంగా చేతి పరిశుభ్రంగా చేసుకునే విధానంను బోధించి విద్యార్థులచే ప్రదర్శించారు. వ్యక్తిగత శుభ్రతచే నులి పురుగుల నిర్మూలన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎం.పి.డి.ఓ. మున్నీ, జిల్లా రోగ నిరోధక అధికారి డా. షికాహయత్, కళాశాల ప్రిన్సిపాల్ ఫకీరా,డా. విజయ,పూర్ణిమ,డా. దివ్య, జిల్లా మాస్ మీడియా అధికారి కె. శ్రీనివాసులు,డి.పి.ఓ. అక్రమ్,,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాద పూరిత భవనాల కూల్చివేత

**-శిధిలావస్థలో ఉన్న ఇండ్లకు నోటీసులు - డిప్యూటీ కమిషనర్ సరిత**



చార్మినార్, మేజర్ న్యూస్ : నగరంలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో మహానగర పాలక సంస్థ చార్మినార్ సర్కిల్ 9 పరిధిలో కూలడానికి సిద్ధంగా ఉన్న భవనాలకు నోటీసులు జారీ చేశామని ఆ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత తెలిపారు. సర్కిల్ పరిధిలోని హుస్సేన్యాలం పురానాపూలు డివిజన్లో కోలడానికి సిద్ధంగా ఉన్న పలు భవనాలకు ముందస్తుగానే నోటీసులు అందజేసి సెక్షన్ అధికారి నరేష్ సిబ్బందితో కలిసి వాటిని కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు అనే పద్యంలో పాతబస్తీలో పలు పురాతన భవనాలు కూలడానికి సిద్ధంగా ఉన్నాయని వాటిని పట్టించుకోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు నోటీసులు అందక ముందే భవన నిర్మాణదారులు జాగ్రత్త పడాలని ఆమె స్పష్టం చేశారు ఇప్పటికే సర్కిల్ పరిధిలో పలు డివిజన్లలో నోటీసులు అందజేశామని త్వరలో వాటిని కూల్చి వేస్తున్నట్లు ఆమె తెలిపారు. కూల్చివేతలు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న చార్మినార్ శాసనసభ్యులు నిరుద్యోకరణ సంఘటనా స్థలానికి చేరుకుని భవన యజమానులతో చర్చించారు ప్రాణ నష్టం జరగకుండానే మందస్తు చర్యలు చేపడుతున్నట్లు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ గ్రౌండ్‌లో బోర్ వెల్ వేయించిన ఉత్సవ కమిటి

- గ్రౌండ్‌లో ఉత్సవాలకు, యోగాసనాలకు మండప నిర్మాణానికి 22 లక్షల రూపాయల నిధులు మంజూరు
- నిధుల మంజూరుకు సహకరించిన నేలపాటి రామారావుకు కాలనీ వాసుల కృతజ్ఞతలు, శాలువాతో సత్కారం

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీ యూత్ అసోసియేషన్ మైదానంలో మంగళవారం ఉత్సవాల నిర్వహణ కోసం సోమవారం బోర్‌వెల్ ను వేయించినట్లు ప్రశాంత్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటి అధ్యక్షులు నేలపాటి రామారావు, ప్రధాన కార్యదర్శి లగ్గోని శ్రీధర్‌గౌడ్‌లు తెలిపారు. ప్రశాంత్‌నగర్ కాలనీ లోని యూత్ అసోసియేషన్ గ్రౌండ్ లో ప్రతి సంవత్సరం జరిగే గణేష్ ఉత్సవాలు, యోగ ఆసనాలు వేసుకునేందుకు మండపం నిర్మించాలని కాలనీ సంక్షేమ సంఘం గణేష ఉత్సవ కమిటికి సూచించారు. వారి కోరిక మేరకు హైదరాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కార్పోరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో యోగ మండపం కొరకు 22 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు నేలపాటి




రామారావుని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌నగర్ కాలనీ అధ్యక్షులు బాలాజీనాద్, ప్రధాన కార్యదర్శి కరుణాకర్‌రెడ్డి, ప్రశాంత్‌నగర్ గణేష్ఉత్సవ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సన్నీ డెంటల్ క్లినిక్ ను ప్రారంభించిన, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారంలో నూతనంగా ఏర్పాటు చేసిన సన్నీ డెంటల్ క్లినిక్‌ను ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రాజు హెచ్ఆర్ ఎమ్డి స్,డాక్టర్ అశ్విని బిడిఎస్ లను అభినందించారు .ఇలాంటి ఆసుపత్రులు ప్రజలకు నమ్మకంతో కూడిన,నాణ్యమైన వైద్యం అందించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, రమేష్ ముదిరాజ్, హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రాజు హెచ్ఆర్ ఎమ్ డి స్,డాక్టర్ అశ్విని బి డి ఎస్, పాల్గొన్నారు.

# అనాథ విద్యార్థుల మధ్య డా. కొలసాని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు


- విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ, అన్నదానం





వనస్థలిపురం,మేజర్న్యూస్ఃఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ కొలసాని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నాగోల్ లాలన ఫౌండేషన్ అనాద విద్యార్థుల మధ్య నిరాడంబరంగా జరుపుకున్నారు. విద్యార్థుల మధ్య జన్మదిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్సిల్స్, పెన్నులు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బారాస నాయకులు పటోళ్ల కార్తీకరెడ్డి కొలసానిని మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సాయినగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కొలసాని మాట్లాడుతూ పుట్టినరోజు పేరుతో హంగు ఆర్భాటం కాకుండా అనాధల మధ్య వేడుకలు జరుపుకొని వారి మధ్య గడపడం సంతోషదాయకంగా ఉందన్నారు. సమాజ హితం కోరుతు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రతి ఒక్కరు అనాధలు, పేదల మధ్య వేడుకలు జరుపుకోవడం లేదా వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం ద్వారా తమం వంతు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని డా. కొలసాని ఆకాంక్షించారు. అనాధల మధ్య వేడుకలు జరుపుకోవడం మానసిక సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు.

## స్మశాన వాటికలో మౌలిక వస్తువులు కల్పించాలని ప్రజావాణీ ఫిర్యాదు



గాజులరామారం మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. 129 సూరారం డివిజన్ పరిధిలోని కళావతి నగర్ లో హిందూ స్మశాన వాటికలో, మార్కండేయ నగర్ లోని ముస్లిం స్మశాన వాటికలో అసంపూర్తిగా నిలిపివేసినటువంటి పనులపై డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సోమవారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ప్రజావాణీ కార్యక్రమంలో దరఖాస్తు ఇవ్వడం జరిగింది. అనంతరం డిప్యూటీ ఇంజనీర్ విశాలాక్షిని కలిసి స్మశాన వాటికలో వసతులు లేక చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చే ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులపై క్షుణ్ణంగా వివరించి వసతులను ఏర్పాటు చేసే విషయంలో తక్షణమే చర్య తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. స్మశానవాటికలు సమీక్షించి కావలసినటువంటి వసతులను ఏర్పాటు చేయడమే కాకుండా పెండింగ్ లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముకుంద రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 11) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలతోపాటు వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆమనగల్లు తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌరస్తా నుంచి జాతీయ రహదారి గుండా బిజెపి నాయకులు, కార్యకర్తల తో కలిసి పట్టణంలోభారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పట్టణ ప్రజలు ఓట్లు వేయలేదని వివక్ష చూపిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థల వివాదం ఆరు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎందుకు పరిష్కరించడం లేదని ఆచారి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు దివ్యాంగులకు పెన్షన్లను పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పడం జరిగింది వితంతువులకు వృద్ధులకు ఒంటరి మహిళలకు రూ 2, వేల నుండి రూ 4, వేలకు పెంచుతామని అదేవిధంగా దివ్యాంగులకు రూ 4, వేల నుండి రూ 6, వేలకు పెంచుతామని మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ. 2500 ఆడపిల్లల పెళ్లిలకు తులం బంగారం, రైతు భరోసా ఎకరానికి రూ 15000 వేల నుంచి 12000 కుదించి కొందరికే రైతు భరోసా ఇస్తున్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ 50 శాతం మందికి చేశారు. మిగతా 50 శాతం మందికి చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు రూ 25000 పెన్షన్ ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అనేక హామీలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన దుయ్యబట్టారు.